# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# పదిహేడవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 17

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: ـ إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري

రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

17

بسم اللہ الرحمٰن الرحیم

قَالَ رَسُوْلُ اللهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## పదిహేడవ భాగం - ఇఖ్తరబ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగఢీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ
Ph : 9866752878

ప్రకాశకులు:

**ఇదార ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు

Contact Address:
MOULANA ABDUL SALAM UMRI
*General Secretary*
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

**17**

بسم اللہ الرحمٰن الرحیم

قَالَ رَسُوْلُ اللهِ ﷺ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమాహూ

దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లం సెలవిచ్చారు:

"ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పినవాడే మీలో అందరికన్నా ఉత్తముడు." (బుఖారీ)

Reg. No. 2164

# సులభశైలిలో ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## పదిహేడవ భాగం - ఇఖ్తరబ

ఇందులో ఖుర్ఆన్‌తోపాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృత్‌సరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్, తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్‌పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కా ముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: మౌలానా ముహమ్మద్ జాకిర్ ఉమ్రి
Ph : 9866752878

ప్రకాశకులు:

**ఇదారా ఫిక్రె ఆఖిరత్**

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీగారు


Contact Address:
MOULANA ABDUL SALAM UMRI
*General Secretary*
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
Phone : 94407 24403

# అల్ అంబియా - 21

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

అనువాదం : 1-24

1. మానవుల కొరకు వారి లెక్కల సమయం దగ్గరపడింది. అయినా వారు ఏమరుపాటుకు గురై విముఖత చూపుతున్నారు. 2. వారి ప్రభువు తరపునుండి వారివద్దకు ఏ ఉపదేశం వచ్చినా, దాన్ని వారు అశ్రద్ధగా వింటారు. ఆట్లాడుతూ ఉంటారు. 3. వారి మనస్సులు వ్యర్థ ఆలోచనల్లో మునిగి ఉన్నాయి. దుర్మార్గులు రహస్యంగా కుట్రలు పన్నుతున్నారు. "ఈ వ్యక్తి మీలాంటి ఒక మానవుడే కదా! మీరు దృష్టి కలిగి ఉండి కూడా మాయాజాలంలో చిక్కుకుపోతారా?" 4. ప్రవక్త ఇలా అన్నారు: "నా ప్రభువు ఆకాశంలోనూ, భూమిపైననూ పలుకబడే ప్రతి మాటను తెలుసుకుంటాడు. ఆయన సర్వం వినేవాడూ, సర్వమూ తెలిసినవాడూను." 5. అయితే వారు ఇలా అన్నారు: "కాదు, ఇవి ఆధారం లేని కలలు. ఇవి ఇతని కల్పనలు, ఇతడు ఒక కవి. పూర్వకాలపు ప్రవక్తలు పంపబడినట్లు, ఇతన్ని కూడా ఏదైనా ఒక సూచన తీసుకురమ్మనండి." 6. వాస్తవం ఏమిటంటే వారికంటే ముందు ఏ జనవాసం కూడా విశ్వసించలేదు. కారణంగా మేము దాన్ని నాశనం చేశాము. వీరు మాత్రం విశ్వసిస్తారా? 7. ఓ ప్రవక్తా! నీకు పూర్వం కూడా మేము పురుషులనే ప్రవక్తలుగా పంపాము. వారికి మేము దైవవాణిని అందజేశాము. ఇది మీకు తెలియకుంటే గ్రంథ ప్రజలను అడిగి తెలుసుకోండి. 8. వారికి మేము అన్నం తినని శరీరాలనూ ఇవ్వలేదు, వారు అమరులుగానూ ఉండిపోలేదు. 9. చివరకు వారికి మేము చేసిన వాగ్దానాలను నెరవేర్చాము. వారినీ, ఇంకా మేము కోరినవారినీ రక్షించాము. అతిక్రమించిన వారిని నాశనం చేశాము. 10. మేము మీ వద్దకు ఒక గ్రంథాన్ని అవతరింపజేశాము. అందులో మీ గురించే ఉంది. అయినప్పటికీ మీరు బుద్ధిని ఉపయోగించరెందుకు? 11. దుర్మార్గుల పట్టణాలను ఎన్నింటినో మేము నుజ్జు నుజ్జు చేసివేశాము. దాని తరువాత మరో జాతిని ఆవిర్భవింపజేశాము.

آيَاتُهَا ١١٢ (٢١) سُوْرَةُ الْاَنْبِيَآءِ مَكِّيَّةٌ (٧٣) رُكُوْعَاتُهَا ٧

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اِقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِيْ غَفْلَةٍ مُّعْرِضُوْنَ ۝١
مَا يَاْتِيْهِمْ مِّنْ ذِكْرٍ مِّنْ رَّبِّهِمْ مُّحْدَثٍ اِلَّا اسْتَمَعُوْهُ
وَهُمْ يَلْعَبُوْنَ ۝٢ لَاهِيَةً قُلُوْبُهُمْ ؕ وَاَسَرُّوا النَّجْوَى ۖ
الَّذِيْنَ ظَلَمُوْا ۖ هَلْ هٰذَآ اِلَّا بَشَرٌ مِّثْلُكُمْ ۚ اَفَتَاْتُوْنَ
السِّحْرَ وَاَنْتُمْ تُبْصِرُوْنَ ۝٣ قٰلَ رَبِّيْ يَعْلَمُ الْقَوْلَ
فِي السَّمَآءِ وَالْاَرْضِ وَهُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝٤ بَلْ
قَالُوْٓا اَضْغَاثُ اَحْلَامٍۢ بَلِ افْتَرٰىهُ بَلْ هُوَ شَاعِرٌ ۚ
فَلْيَاْتِنَا بِاٰيَةٍ كَمَآ اُرْسِلَ الْاَوَّلُوْنَ ۝٥ مَآ اٰمَنَتْ
قَبْلَهُمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا ۚ اَفَهُمْ يُؤْمِنُوْنَ ۝٦
وَمَآ اَرْسَلْنَا قَبْلَكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ
فَسْئَلُوْٓا اَهْلَ الذِّكْرِ اِنْ كُنْتُمْ لَا تَعْلَمُوْنَ ۝٧
وَمَا جَعَلْنٰهُمْ جَسَدًا لَّا يَاْكُلُوْنَ الطَّعَامَ وَمَا
كَانُوْا خٰلِدِيْنَ ۝٨ ثُمَّ صَدَقْنٰهُمُ الْوَعْدَ فَاَنْجَيْنٰهُمْ
وَمَنْ نَّشَآءُ وَاَهْلَكْنَا الْمُسْرِفِيْنَ ۝٩ لَقَدْ اَنْزَلْنَآ
اِلَيْكُمْ كِتٰبًا فِيْهِ ذِكْرُكُمْ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ۝١٠ وَكَمْ
قَصَمْنَا مِنْ قَرْيَةٍ كَانَتْ ظَالِمَةً وَّاَنْشَاْنَا
بَعْدَهَا قَوْمًا اٰخَرِيْنَ ۝١١ فَلَمَّآ اَحَسُّوْا بَاْسَنَآ اِذَا
هُمْ مِّنْهَا يَرْكُضُوْنَ ۝١٢ لَا تَرْكُضُوْا وَارْجِعُوْٓا اِلٰى مَآ
اُتْرِفْتُمْ فِيْهِ وَمَسٰكِنِكُمْ لَعَلَّكُمْ تُسْئَلُوْنَ ۝١٣ قَالُوْا
يٰوَيْلَنَآ اِنَّا كُنَّا ظٰلِمِيْنَ ۝١٤ فَمَا زَالَتْ تِّلْكَ
دَعْوٰىهُمْ حَتّٰى جَعَلْنٰهُمْ حَصِيْدًا خٰمِدِيْنَ ۝١٥ وَمَا
خَلَقْنَا السَّمَآءَ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَا لٰعِبِيْنَ ۝١٦ لَوْ

12. వారు మా శిక్షను గ్రహించి అక్కడి నుండి పారిపోసాగారు. 13. అప్పుడు వారితో ఇలా పలకటం జరిగింది; "పారిపోకండి, మీరు అనుభవిస్తున్న సుఖాల వైపునకు, ఇళ్ళల్లో ఉన్న విలాస వస్తువుల వైపునకు మరలిపోండి. తప్పకుండా మిమ్మల్ని ప్రశ్నించడం జరుగుతుంది. 14. అప్పుడు వారు ఇలా అన్నారు; "అయ్యో! మా దౌర్భాగ్యం నిస్సందేహంగా మేము అపరాధులమే. 15. మేము వారిని నూర్పిడి చేసిన పంటవలె చేసే వరకు వారు ఇలాగే అరుస్తూ ఉండిపోయారు. 16. మేము ఈ ఆకాశాన్నీ, భూమినీ వాటి మధ్య ఉన్న సమస్తాన్ని ఆట్లాటగా సృష్టించలేదు. 17. ఒకవేళ మేము ఏదైనా ఆట వస్తువును చేయదలిస్తే, అసలు మేము చేయవలసింది కేవలం ఇంతే అయితే, మా వద్ద ఉన్న దానినే చేసుకునేవారము. 18. అయితే మేము అసత్యాన్ని సత్యంతో దెబ్బ తీస్తాము. అది దాని తలను పగలగొడుతుంది. చూస్తూ ఉండగానే అది సమసిపోతుంది. మీరు కల్పిస్తున్న విషయాల కారణంగా మీరే నాశనం అవుతారు. 19. భూమ్యాకాశాలలో ఉన్నవన్నీ అల్లాహ్‌కే చెందినవి. ఆయన వద్ద ఉన్న వారు ఆయన ఆరాధనను ధిక్కరించరు. చింతించరు కూడా. 20. రాత్రీపగలు ఆయన స్తోత్రం చేస్తూనే ఉంటారు. అలసట చెందరు. 21. వారు ప్రపంచంలో కల్పించుకున్న ఆరాధ్యులు వారిని లేపి నిలబెట్టగలరా? 22. ఒకవేళ ఆకాశంలో, భూమిలో ఒక్క అల్లాహ్ తప్ప ఇతర ఆరాధ్యులు కూడా ఉంటే రెండింటి వ్యవస్థ చిన్నాభిన్నమై ఉండేది. కనుక మహా సింహాసనానికి ప్రభువైన అల్లాహ్ వారు కల్పించే విషయాలకు అతీతుడు, పరిశుద్ధుడు. 23. ఆయన తాను చేసిన దానికి సమాధానం చెప్పవలసిన అవసరం లేదు. కాని ఇతరులందరూ సమాధానం చెప్పితీరాలి. 24. ఆయన్ని కాదని వారు ఇతర ఆరాధ్యులను కల్పించుకున్నారా? ప్రవక్తా! వారితో ఇలా అను; "మీ సాక్ష్యాన్ని తీసుకురండి. ఇందులో నాతో ఉన్నవారి ప్రస్తావన కూడా ఉంది. నాకంటే ముందు వారి ప్రస్తావన కూడా ఉంది. అయితే వారిలో చాలా మందికి యదార్థమేమిటో తెలియదు. అందువల్లే వారు విముఖత చూపుతున్నారు.

اَرَدْنَآ اَنْ نَّتَّخِذَ لَهْوًا لَّاتَّخَذْنٰهُ مِنْ لَّدُنَّآ
اِنْ كُنَّا فٰعِلِيْنَ ﴿١٧﴾ بَلْ نَقْذِفُ بِالْحَقِّ عَلَى
الْبَاطِلِ فَيَدْمَغُهٗ فَاِذَا هُوَ زَاهِقٌ ۚ وَلَكُمُ الْوَيْلُ
مِمَّا تَصِفُوْنَ ﴿١٨﴾ وَلَهٗ مَنْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ
وَمَنْ عِنْدَهٗ لَا يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِهٖ
وَلَا يَسْتَحْسِرُوْنَ ﴿١٩﴾ يُسَبِّحُوْنَ الَّيْلَ وَالنَّهَارَ
لَا يَفْتُرُوْنَ ﴿٢٠﴾ اَمِ اتَّخَذُوْٓا اٰلِهَةً مِّنَ الْاَرْضِ
هُمْ يُنْشِرُوْنَ ﴿٢١﴾ لَوْ كَانَ فِيْهِمَآ اٰلِهَةٌ اِلَّا اللّٰهُ
لَفَسَدَتَا ۚ فَسُبْحٰنَ اللّٰهِ رَبِّ الْعَرْشِ عَمَّا
يَصِفُوْنَ ﴿٢٢﴾ لَا يُسْـَٔلُ عَمَّا يَفْعَلُ وَهُمْ يُسْـَٔلُوْنَ ﴿٢٣﴾
اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖٓ اٰلِهَةً ۚ قُلْ هَاتُوْا بُرْهَانَكُمْ ۚ
هٰذَا ذِكْرُ مَنْ مَّعِيَ وَذِكْرُ مَنْ قَبْلِيْ ۚ بَلْ اَكْثَرُهُمْ
لَا يَعْلَمُوْنَ ۙ الْحَقَّ فَهُمْ مُّعْرِضُوْنَ ﴿٢٤﴾

---

**1-24 వాక్యాల వ్యాఖ్యానం :**

సహ్‌ల్ బిన్ సఅద్(ర) ఇలా ఉల్లేఖిస్తున్నారు: ప్రవక్త (స) "నేను ఎలా పంపబడ్డానంటే నేనూ, తీర్పు దినం ఇలా ఉన్నాము అని పలికి, ప్రవక్త (స) తన చూపుడు వ్రేలును, మధ్య వేలును ఎత్తి చూపారు.

(ముత్తఫకున్ అలైహి, తైసీరుల్ ఖుర్ఆన్)

1. ఈ వాక్యంలో సామాన్య మానవుల లేదా మక్కా అవిశ్వాసుల పరిస్థితిని ప్రస్తావించటం జరిగింది. వారు రోజురోజుకూ తీర్పు దినానికి దగ్గర అవుతూ ఉన్నారు. ఈ విధంగా వారు తీర్పు మైదానంలో అల్లాహ్ ముందు తమ కర్మల విచారణకు సమీపిస్తూ ఉన్నారు. అందుకని వారు ప్రవక్త (స)ను విశ్వసించి ఆ రోజు సాఫల్యం పొందడానికి

ప్రయత్నించి ఉండవలసింది. కాని పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. తీర్పు మైదానంలోని విచారణ పట్ల ఏమరుపాటుకు గురియై ఉన్నారు. తీర్పు దినం గురించి ఎటువంటి విచారమూ లేకుండా తాత్కాలిక ఇహలోక సుఖాల్ని జీవిత ఆశయాలుగా భావిస్తున్నారు.

ఖుర్‌ఆన్ వాక్యాలు, సూరాలు నిరంతరం అవతరిస్తూ ఉండేవి. ఈ నిరంతర హెచ్చరికలు, బోధనలు విని, గ్రహించి మక్కా అవిశ్వాసుల మనసులు ఇస్లామ్ స్వీకరించి ఉండవలసింది. కాని వారు అహంకారం వల్ల ఎల్లప్పుడూ ఖుర్‌ఆన్ పట్ల హాస్యంగా ప్రవర్తించేవారు. తమ ఆటపాటల, సుఖభోగాల జీవితంలో నిమగ్నమయి ఉండేవారు. ఈ కారణంగా వారి హృదయాలు ఖుర్‌ఆన్ వాక్యాలను గురించి ఆలోచించకుండా, గ్రహించకుండా విముఖత చూపాయి.

3-4. మక్కా అవిశ్వాసులు దైవదూతలే అల్లాహ్ ప్రవక్తలు కాగలరని, ఒకవేళ మానవుల్లోని ఎవరైనా "నేను దైవప్రవక్తను" అని అంటే తన తరపు నుండి సత్యసూచకంగా, నిదర్శనంగా ఏదైనా మహిమ చూపిస్తాడు. అటువంటి వాడు మాంత్రికుడు అవుతాడు అని భావించేవారు. అందువల్లే వారు ప్రజలను ఇస్లాం నుండి దూరంగా ఉంచడానికి కుట్రలు పన్నారు. అంతేకాక ప్రజలతో, "ముహమ్మద్ (స) కూడా మీ వంటి మానవుడే. అయితే అతని మాటల్లో మాయ ఉంది. మరి ఎందుకు మీరు అతన్ని అనుసరిస్తున్నారు?" అని అనేవారు.

అబుస్సఊద్ ఇలా పేర్కొన్నారు; "దైవచట్టాల అనుసరణ కొరకు, మానవుల మార్గదర్శకత్వం కొరకు మానవున్ని మాత్రమే ప్రవక్తగా పంపడం సరియైనది అనే సంగతిని అవిశ్వాసులు మరచిపోయారు." (తైసీరుర్రహ్మాన్)

5. మక్కా అవిశ్వాసులు ఖుర్‌ఆన్ దైవగ్రంథం కాదని ప్రజలను నమ్మించడానికి చాలా ప్రయత్నించారు. ఒకవేళ ప్రవక్త అయితే ఏదైనా నిదర్శనం తెచ్చి చూపెట్టాలి అని కోరేవారు. వారు తమ అహంకారం, ధిక్కారం, తిరస్కారం మూలంగా ఈ విధంగా ప్రశ్నించేవారు. ఎందుకంటే ఖుర్‌ఆన్ వాక్యాలు, ప్రవక్త (స) ద్వారా ప్రదర్శించబడుతున్న మహిమలు వారు విశ్వసించటానికి సరిపోతాయి. పూర్వ ప్రవక్తల మహిమలు చూసి విశ్వసించినట్లు వీరూ విశ్వసిస్తారనే విషయం ఒకవేళ అల్లాహ్ జ్ఞానపరిధిలో ఉంటే అల్లాహ్ (త) అటువంటి నిదర్శనాలను పంపించి ఉంటాడు. కాని వారి వాదన తీరు కేవలం సత్యతిరస్కారాన్నే సూచిస్తుంది. అందువల్లే అల్లాహ్ వారికి సమాధానమిస్తూ వీరికంటే ముందు గతించిన అవిశ్వాస జాతులు కూడా వీరిలా నిదర్శనాలను, మహిమలను కోరారని, అయితే వాటిని ప్రదర్శించిన తరువాత కూడా వారు విశ్వసించలేదని, అప్పుడు మేము వారికి ఎటువంటి గడువు ఇవ్వకుండా నాశనం చేశామని, ఈ మక్కా అవిశ్వాసులు కూడా వారిలాగే ప్రవర్తిస్తారని తెలియజేశాడు. (తైసీరుర్రహ్మాన్)

8. పై అంశాన్ని సమర్థిస్తూ అల్లాహ్ (త) పూర్వం వచ్చిన ప్రవక్తలు రక్తమాంసాలు గల మానవులేనని, అన్నపానీయాలు భుజించే మానవులేనని విశదపరిచాడు. అదే విధంగా సూరె ఫుర్ఖాన్‌లోని 2వ వాక్యంలో ఇలా ఆదేశించాడు; "మేము నీ కంటే ముందు పంపిన ప్రవక్తలందరూ తినే, త్రాగే మానవులే. వారు ప్రపంచంలో ఒక నిర్ణీత కాలం వరకు జీవించి చనిపోయేవారు. అదే విధంగా అల్లాహ్ (త) ఈ సూరాలోని 34వ వాక్యంలో ఇలా పేర్కొన్నాడు; "మేము నీకంటే ముందు ఎవరికీ శాశ్వత జీవితాన్ని ప్రసాదించలేదు." మహిమలను కోరిన జాతుల వద్దకు పంపబడిన ప్రవక్తలకు అల్లాహ్ (త) ఒకవేళ వారు మహిమలు చూసి కూడా విశ్వసించకపోతే వారిని నాశనం చేయడం జరుగుతుందని సెలవిచ్చాడు. అయితే అలాగే జరిగింది. నిదర్శనాలు చూపినా వారు విశ్వసించలేదు. (తైసీరుర్రహ్మాన్)

ఆ తరువాత ఈ ఖుర్‌ఆన్ గొప్ప గ్రంథం అని ఈ గ్రంథం మీలోని ఒక వ్యక్తిపై అవతరించడం జరిగిందని, ఇది మీ కొరకు గౌరవ సూచకం అని, ఇంకా ఇందులో మంచి బోధనలు ఉన్నాయని, వీటిని అనుసరిస్తే ఉభయ లోకాల్లోనూ సాఫల్యం పొందుతారని సెలవియ్యబడింది.

9. ఇది యమన్‌లోని ఒక పట్టణం. ఈ ప్రాంతంలో అల్లాహ్ (త) ఒక ప్రవక్తను పంపాడు. ఈ జాతి తీవ్రహింసలకు గురయింది. అప్పుడువారు పశ్చాత్తాపం చెందారు. కాని వారి పశ్చాత్తాపం ఏమాత్రం ఫలితం ఇవ్వలేదు. (తైసీరుర్రహ్మాన్)

10. అల్లాహ్ (త) అవిశ్వాసులను, బహుదైవారాధకులను వారి అకృత్యాల ఫలితంగా నాశనం చేస్తాడు. సృష్టింలోని ఏ వస్తువునూ అల్లాహ్ (త) అనవసరంగా సృష్టించలేదు. వాటిని సృష్టించడంలో ఒక ఉద్దేశం ఉంది. దాసులు ఆయన అనుగ్రహాలను పొంది కృతజ్ఞత చూపాలి. ఆయన్నే ప్రార్థించాలి. అల్లాహ్‌కు కృతఘ్నత చూపే, ధిక్కరించే జాతిని అల్లాహ్ శిక్షకు గురిచేస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

11-15. ఈ ప్రాంతం వారు అల్లాహ్ వాక్యాలను తిరస్కరించారు. అవిశ్వాసాన్ని అవలంభించారు. అప్పుడు అల్లాహ్ (త) వీరిలో చాలా మందిని బఖ్తునసర్ ద్వారా సంహరించాడు. వీరి స్థానంలో మరో జాతిని తెచ్చాడు. వీరు ధార్మికంగా, నైతికంగా వారికంటే ఉన్నతులు. వారిని దైవశిక్ష సమీపించినప్పుడు వారు అక్కడి నుండి పారిపోసాగారు. అప్పుడు దైవదూతలు అపహాస్యంగా వారితో పారిపోకండి, సుఖభోగాలలో ఉండండి. మీరు చాలా గొప్పవారు, మీ సలహాలు కోరే ప్రజలు మీ వద్దకు వచ్చారని అన్నారు. దైవశిక్షను సైన్యం రూపంలో చూసి వారు పశ్చాత్తాపం చెంది చేతులు నులుపుకున్నారు. అరుస్తూ కేకలు వేస్తూ చివరికి వారు సంహరించబడ్డారు.

17. మేము ఒకవేళ హాస్యంగానైనా ఇతరులను భార్యలుగా, కుమారులుగా చేసుకోలేదు. అవిశ్వాసులు అల్లాహ్ జిన్నులతో వివాహం చేసుకున్నాడని, వారికి కుమార్తెలు దైవదూతలు పుట్టారని, ఇంకా యూదులు అల్లాహ్ మర్యమ్‌ను తన భార్యగా చేసుకున్నాడని వారికి ఈసా (అ) జన్మించారని భావిస్తున్నారు. అలా చేయాలనే ఉంటే మా ఆరాధనలో నిమగ్నమయి ఉన్న దేవకన్యలను, దైవదూతలను మా సంతానంగా చేసుకుంటాము ఇలా మేము చేయలేదు. ఇది మాకు ఎంతమాత్రం తగదు. మేము సర్వసృష్టికీ ప్రభువులము. అందరూ మా దాసులు. మీలో ఎవరైనా తమ బానిసలను భార్యలుగా, కుమారులుగా చేసుకున్నారా? మీరు అలా చేయనప్పుడు మేమెలా చేస్తామని భావించారు? (తైసీరుర్రహ్మాన్)

18. ఖుర్‌ఆన్‌లోని సాక్ష్యాధారాల ద్వారా మూఢవిశ్వాసాలను ఖండించటం జరిగింది. ఖుర్‌ఆన్ అవతరించబడిన తరువాత కూడా మీరు విగ్రహారాధన మానుకోకపోతే మీ వినాశనానికి వేచి ఉండండి అని హెచ్చరించబడింది. (తైసీరుర్రహ్మాన్)

19-20. ఇందులో పై అంశాన్ని సమర్థించబడింది. అల్లాహ్ భూమ్యాకాశాలలో ఉన్న సృష్టితాలన్నింటికీ ప్రభువు. ఆయన నిరపేక్షాపరుడు. ఆయనకు భార్యకాని, సంతానం కానీ లేరు. దైవదూతలు ఆయన ఆరాధనలో నిమగ్నమయి ఉన్నారు. ఎప్పుడూ అలసట చెందరు. (తైసీరుర్రహ్మాన్)

21. విగ్రహారాధకులు పూజిస్తున్న విగ్రహాలు వారి మృతులను బ్రతికిస్తాయా? అని ప్రశ్నించటం జరిగింది. బ్రతికించలేరని సమాధానం లభించింది. అవిశ్వాసులు దాన్ని ఒప్పుకున్నారు. అందువల్ల ఆ విగ్రహాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆరాధనకు అర్హులు కావు. (తైసీరుర్రహ్మాన్)

22. ఆరాధ్యుడు ఒక్కడే అని, అనేక దేవుళ్ళు లేరని బుద్ధి కూడా సాక్ష్యం ఇస్తుంది. అలా జరిగితే విశ్వవ్యవస్థ అంతా చిన్నాభిన్నమై ఉండేది. ప్రతి దేవుడు తన ఇష్టం వచ్చినట్లు చేస్తాడు. (మూమినూన్-91) అల్లాహ్ తప్ప ఇతర ఆరాధ్యులెవ్వరూ లేరని తేలింది. (తైసీరుర్రహ్మాన్)

23. అల్లాహ్ (త) విశ్వప్రభుత్వం తన అధీనంలో ఉందని, తనను అడ్డుకునే వారెవరూ లేరని ప్రకటించాడు. మానవులు మరియు జిన్నులను విచారించడం జరుగుతుంది. అందరూ ఆయనకు దాసులే. ఆయనే అందరికీ ప్రభువు పోషకుడు, ఆరాధ్యుడు. (తైసీరుర్రహ్మాన్)

24. రెండవసారి అవిశ్వాసుల విగ్రహారాధనను ఖండించటం జరిగింది. మీరు చేస్తున్న ఈ విగ్రహారాధనకు ఏదైనా సాక్ష్యం ఉంటే వారిని తెమ్మని చెప్పమని ప్రవక్త (స)ను అల్లాహ్ ఆదేశించాడు. ఖుర్‌ఆన్‌లోనూ, తౌరాతులోను, ఇంజీలులోనూ, అల్లాహ్‌కు సాటి ఉన్నట్లు ఎక్కడా లేదు. ఏ ఆధారం లేకుండా ఇంత పెద్ద పాపాన్ని తమ నోటితో ఎందుకు పలుకుతున్నారు? వాస్తవం ఏమిటంటే ఖుర్‌ఆన్ గొప్పతనాన్ని మీరు గ్రహించలేదు. అందువల్లే అల్లాహ్ దైవత్వంలో ఉన్న సాక్ష్యాధారాలను ధిక్కరిస్తున్నారు. (తైసీరుర్రహ్మాన్)

وَمَآ أَرْسَلْنَا
مِن قَبْلِكَ مِن رَّسُولٍ إِلَّا نُوحِىٓ إِلَيْهِ أَنَّهُۥ لَآ
إِلَٰهَ إِلَّآ أَنَا۠ فَٱعْبُدُونِ ﴿٢٥﴾ وَقَالُوا ٱتَّخَذَ ٱلرَّحْمَٰنُ
وَلَدًا ۗ سُبْحَٰنَهُۥ ۚ بَلْ عِبَادٌ مُّكْرَمُونَ ﴿٢٦﴾ لَا يَسْبِقُونَهُۥ
بِٱلْقَوْلِ وَهُم بِأَمْرِهِۦ يَعْمَلُونَ ﴿٢٧﴾ يَعْلَمُ مَا
بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ وَلَا يَشْفَعُونَ إِلَّا لِمَنِ
ٱرْتَضَىٰ وَهُم مِّنْ خَشْيَتِهِۦ مُشْفِقُونَ ﴿٢٨﴾ وَمَن
يَقُلْ مِنْهُمْ إِنِّىٓ إِلَٰهٌ مِّن دُونِهِۦ فَذَٰلِكَ نَجْزِيهِ
جَهَنَّمَ ۚ كَذَٰلِكَ نَجْزِى ٱلظَّٰلِمِينَ ﴿٢٩﴾ أَوَلَمْ يَرَ
ٱلَّذِينَ كَفَرُوٓا أَنَّ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ كَانَتَا
رَتْقًا فَفَتَقْنَٰهُمَا ۖ وَجَعَلْنَا مِنَ ٱلْمَآءِ كُلَّ شَىْءٍ
حَىٍّ ۖ أَفَلَا يُؤْمِنُونَ ﴿٣٠﴾ وَجَعَلْنَا فِى ٱلْأَرْضِ رَوَٰسِىَ
أَن تَمِيدَ بِهِمْ وَجَعَلْنَا فِيهَا فِجَاجًا سُبُلًا
لَّعَلَّهُمْ يَهْتَدُونَ ﴿٣١﴾ وَجَعَلْنَا ٱلسَّمَآءَ سَقْفًا
مَّحْفُوظًا ۖ وَهُمْ عَنْ ءَايَٰتِهَا مُعْرِضُونَ ﴿٣٢﴾ وَهُوَ
ٱلَّذِى خَلَقَ ٱلَّيْلَ وَٱلنَّهَارَ وَٱلشَّمْسَ وَٱلْقَمَرَ ۖ
كُلٌّ فِى فَلَكٍ يَسْبَحُونَ ﴿٣٣﴾ وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّن
قَبْلِكَ ٱلْخُلْدَ ۖ أَفَإِي۟ن مِّتَّ فَهُمُ ٱلْخَٰلِدُونَ ﴿٣٤﴾
كُلُّ نَفْسٍ ذَآئِقَةُ ٱلْمَوْتِ ۗ وَنَبْلُوكُم بِٱلشَّرِّ
وَٱلْخَيْرِ فِتْنَةً ۖ وَإِلَيْنَا تُرْجَعُونَ ﴿٣٥﴾ وَإِذَا
رَءَاكَ ٱلَّذِينَ كَفَرُوٓا إِن يَتَّخِذُونَكَ إِلَّا هُزُوًا
أَهَٰذَا ٱلَّذِى يَذْكُرُ ءَالِهَتَكُمْ وَهُم بِذِكْرِ ٱلرَّحْمَٰنِ
هُمْ كَٰفِرُونَ ﴿٣٦﴾ خُلِقَ ٱلْإِنسَٰنُ مِنْ عَجَلٍ ۚ سَأُو۟رِيكُمْ
ءَايَٰتِى فَلَا تَسْتَعْجِلُونِ ﴿٣٧﴾ وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا
ٱلْوَعْدُ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٣٨﴾ لَوْ يَعْلَمُ ٱلَّذِينَ
كَفَرُوا حِينَ لَا يَكُفُّونَ عَن وُجُوهِهِمُ ٱلنَّارَ وَلَا
عَن ظُهُورِهِمْ وَلَا هُمْ يُنصَرُونَ ﴿٣٩﴾ بَلْ تَأْتِيهِم

**అనువాదం : 25-51**

25. మేము నీకు పూర్వం ఏ ప్రవక్తను పంపినా, అతనికి వహీ ద్వారా, "నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు. కనుక మీరు నాకే దాస్యం చేయండి" అనే విషయాన్నే తెలియజేశాము." 26. వారు, "కరుణామయుడు దత్తత తీసుకున్నాడు" అని అంటారు. అల్లాహ్ ఎంతో పరిశుద్ధుడు. అయితే వారు గౌరవనీయులైన దాసులు. 27. వారు అయన ఆదేశాల్ని అధిగమించరు. వారు కేవలం అయన ఆదేశాన్నే పాలిస్తారు. 28. ఆయనకు వారి ముందు ఉన్నదీ తెలుసు, వారి వెనుక ఉన్నదీ తెలుసు. అల్లాహ్ ఇష్టపడిన వాడి గురించి తప్ప ఎవరి గురించీ సిఫారసు చేయరు. వారు ఆయన భయభీతుల వల్ల వినమ్రతను పాటిస్తారు. 29. వారిలో ఎవరైనా "నేను కూడా అల్లాహ్‌కు సాటిగా ఒక ఆరాధ్యుడ్ని" అని అంటే అతనికి మేము నరకశిక్షను విధిస్తాము. దుర్మార్గులకు మేము ఇదే విధంగా ప్రతిఫలం ఇస్తాము. 30. తిరస్కరించినవారు వీటిని గురించి ఆలోచించరా? ఆకాశాలూ, భూమీ పరస్పరం కలసి ఉండేవనీ, తరువాత మేము వాటిని వేరు చేశామనీ, ప్రాణం ఉన్న ప్రతి దానినీ నీళ్ళతో సృష్టించామనీ? మరి వారు విశ్వసించరా? 31. మేము భూమిపై పర్వతాలను పటిష్టంగా నిలబెట్టాము. అదివాటితో దొర్లిపోకుండా ఉండాలని, మేము దానిపై విశాలమైన మార్గాలను నిర్మించాము. ప్రజలు తమ మార్గాలను తెలుసుకుంటారని. 32. మేము ఆకాశాన్ని ఒక సురక్షితమైన కప్పుగా చేశాము. అయినా వారు దాని సూచనల పట్ల తిరస్కరిస్తూనే ఉన్నారు. 33. రాత్రీపగలనూ, సూర్యచంద్రాదులనూ సృష్టించినవాడు అల్లాహ్‌యే. ఇవన్నీ తమతమ కక్ష్యలో భ్రమిస్తూ ఉన్నాయి. 34. ఓ ప్రవక్తా! మేము నీకు పూర్వం ఏ మానవునికీ శాశ్వత జీవితాన్ని ప్రసాదించ లేదు. నీవు ఒకవేళ మరణిస్తే, వారు మాత్రం శాశ్వతంగా ఉండిపోతారా? 35. ప్రతి ప్రాణీ మరణాన్ని తప్పక చవిచూస్తుంది. మేము మీ అందరినీ మంచీ చెడులకు గురిచేసి పరీక్షిస్తున్నాము. చివరకు మీరు మా వైపునకే మరలి రావలసి ఉంది. 36. ఈ సత్య తిరస్కారులు నిన్ను చూసినప్పుడు, "మీ ఆరాధ్యుల గురించి ప్రస్తావిస్తూ ఉండే వ్యక్తి ఇతనేనా?" అని ఎగతాళి చేస్తూ ఉంటారు. అయితే వారు మాత్రం కరుణామయుని

بَغْتَةً فَتَبْهَتُهُمْ فَلَا يَسْتَطِيْعُوْنَ رَدَّهَا وَلَا هُمْ
يُنْظَرُوْنَ (٤٠) وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّنْ
قَبْلِكَ فَحَاقَ بِالَّذِيْنَ سَخِرُوْا مِنْهُمْ مَّا كَانُوْا
بِهٖ يَسْتَهْزِءُوْنَ (٤١) قُلْ مَنْ يَّكْلَؤُكُمْ بِالَّيْلِ وَ
النَّهَارِ مِنَ الرَّحْمٰنِ ؕ بَلْ هُمْ عَنْ ذِكْرِ رَبِّهِمْ
مُّعْرِضُوْنَ (٤٢) اَمْ لَهُمْ اٰلِهَةٌ تَمْنَعُهُمْ مِّنْ دُوْنِنَا ؕ
لَا يَسْتَطِيْعُوْنَ نَصْرَ اَنْفُسِهِمْ وَلَا هُمْ مِّنَّا يُصْحَبُوْنَ (٤٣)
بَلْ مَتَّعْنَا هٰٓؤُلَآءِ وَاٰبَآءَهُمْ حَتّٰى طَالَ عَلَيْهِمُ الْعُمُرُ ؕ
اَفَلَا يَرَوْنَ اَنَّا نَاْتِى الْاَرْضَ نَنْقُصُهَا مِنْ اَطْرَافِهَا ؕ
اَفَهُمُ الْغٰلِبُوْنَ (٤٤) قُلْ اِنَّمَآ اُنْذِرُكُمْ بِالْوَحْيِ ۖ
وَلَا يَسْمَعُ الصُّمُّ الدُّعَآءَ اِذَا مَا يُنْذَرُوْنَ (٤٥)
وَلَئِنْ مَّسَّتْهُمْ نَفْحَةٌ مِّنْ عَذَابِ رَبِّكَ لَيَقُوْلُنَّ
يٰوَيْلَنَآ اِنَّا كُنَّا ظٰلِمِيْنَ (٤٦) وَنَضَعُ الْمَوَازِيْنَ
الْقِسْطَ لِيَوْمِ الْقِيٰمَةِ فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْـًٔا ؕ وَاِنْ
كَانَ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ اَتَيْنَا بِهَا ؕ وَكَفٰى
بِنَا حٰسِبِيْنَ (٤٧) وَلَقَدْ اٰتَيْنَا مُوْسٰى وَ هٰرُوْنَ
الْفُرْقَانَ وَضِيَآءً وَّذِكْرًا لِّلْمُتَّقِيْنَ (٤٨) الَّذِيْنَ
يَخْشَوْنَ رَبَّهُمْ بِالْغَيْبِ وَهُمْ مِّنَ السَّاعَةِ مُشْفِقُوْنَ (٤٩)
وَهٰذَا ذِكْرٌ مُّبٰرَكٌ اَنْزَلْنٰهُ ؕ اَفَاَنْتُمْ لَهٗ مُنْكِرُوْنَ (٥٠)
وَلَقَدْ اٰتَيْنَآ اِبْرٰهِيْمَ رُشْدَهٗ مِنْ قَبْلُ وَكُنَّا بِهٖ
عٰلِمِيْنَ (٥١)

ప్రస్తావనను తిరస్కరిస్తూ ఉన్నారు. 37. మానవుడు తొందరపాటుగల ప్రాణి. ఇప్పుడే నేను నా సూచనలను మీకు చూపిస్తాను. నన్ను తొందరపెట్టకండి. 38. వారిలా అంటున్నారు; "నీవు సత్యవంతుడవే అయితే ఈ హెచ్చరిక ఎప్పుడు సంభవిస్తుంది." 39. అయ్యో! ఈ అవిశ్వాసులకు ఆ సమయం గురించి కొంతైనా తెలిసి ఉంటే ఎంత బాగుండు! అప్పుడు వారు అగ్ని నుండి తమ ముఖాలను గానీ, తమ వీపులనుగానీ కాపాడుకో లేరు. ఇంకా వారికి ఎటువంటి సహాయమూ అందదు. 40. అది అకస్మాత్తుగా వచ్చిపడుతుంది. అది వారిని హఠాత్తుగా ఎలా చుట్టుముట్టుతుందంటే, వారు దాన్ని వారించనూ లేరు. వారికి వ్యవధి కూడా ఇవ్వబడదు. 41. నీకంటే ముందు కూడా ప్రవక్తలు ఎగతాళి చేయ బడ్డారు. అయితే ఎగతాళి చేసినవారు, తాము ఎగతాళి చేసిన దానికే గురయ్యారు. 42. "ఓ ప్రవక్తా! రాత్రీ పగలూ మిమ్మల్ని కరుణామయుని నుండి కాపాడ గలవాడెవ్వడు?" అని వారిని అడుగు. వాస్తవమేమి టంటే వారు తమ ప్రభువు హితబోధకే విముఖత చూపుతున్నారు. 43. మాకు వ్యతిరేకంగా వారికి సహాయం చేసే దేవుళ్ళు ఎవరైనా ఉన్నారా? వారు తమకు తామే సహాయం చేసుకోనూ లేరు. ఇంకా వారికి మా సహాయసహకారాలూ లేవు. 44. వాస్తవం ఏమిటంటే, వారికీ, వారి పెద్దలకూ మేము ప్రాపంచిక అనుగ్రహాలను ప్రసాదిస్తూ వచ్చాము. ఈ విధంగా వారి జీవితం గడిచింది. మరి మేము భూమిని విభిన్న వైపులనుండి తగ్గిస్తూ వస్తున్న విషయం వారు చూడటం లేదా? వారే ఆధిక్యం పొందుతారా ఏమిటి? 45. "నేను దైవవాణి ఆధారంగానే మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను" అని వారితో అను. కాని హెచ్చరించినా చెవిటివారు పిలుపును వినలేరు. 46. ఒకవేళ నీ ప్రభువు శిక్ష ఏమాత్రం వారిని ముట్టుకున్నా వెంటనే, "అయ్యో! మా పాడుగాను! ముమ్మాటికీ మేము దోషులమే" అని నిరాశ వ్యక్తపరుస్తారు. 47. ఖచ్చితంగా తూచే తూనికలను మేము తీర్పుదినం నాడు ఏర్పాటు చేస్తాము. ఏ వ్యక్తికీ రవ్వంత అన్యాయం కూడా జరుగదు. అది ఆవగింజంత ఉన్నా, దాన్ని మేము తీసుకు వస్తాము. విచారణకు మేమే చాలు. 48. మేము మూసా, హారూన్‌లకు గీటురాయినీ, వెలుగునూ, జ్ఞాపికనూ దైవభీతిపరుల మేలు కొరకు ప్రసాదించి ఉన్నాము. 49. వారు తమ ప్రభువుకు అగోచరపరంగా భయపడతారు. ఇంకా వారు తీర్పుదినం పట్ల భయం కలిగి ఉంటారు. 50. ఇప్పుడు ఈ శుభప్రదమైన జ్ఞాపిక, దీన్ని మేము అవతరింపజేశాము. అయినప్పటికీ మీరు దీన్ని తిరస్కరిస్తున్నారా? 51. ఇంతకు ముందు మేము ఇబ్రాహీమ్‌కు బుద్ధిజ్ఞానాలను ప్రసాదించి ఉన్నాము. అతన్ని గురించి మాకు బాగా తెలుసు.

**25-51. వాక్యాల వ్యాఖ్యానం**

వాక్యాల సంబంధం: వెనుకటి వాక్యాల్లో ఏకదైవారాధన సాక్షాధారాలు కలిగి ఉన్నదని, బహుదైవారాధన ఎటువంటి సాక్షాధారాలూ కలిగిలేదని పైగా తాతముత్తాతల మూఢవిశ్వాసాలపై ఉందని పేర్కొనబడింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో ప్రవక్తలందరి విశ్వాసం ఏకదైవారాధనపైనే ఉండేదని ప్రవక్తలందరూ తమతమ జాతులను కేవలం అల్లాహ్‌నే ప్రార్థించమని, ఆయన తప్ప ఇతరులెవ్వరూ దానికి తగని వారని మాత్రమే బోధించారు.

ఏ దైవగ్రంథంలోనూ అల్లాహ్ మాత్రమే మీ ఆరాధ్యుడు అని మాత్రమే ఉంది. కాని అవిశ్వాసులు దీన్ని అంగీకరించటం లేదు. కుమారుల సహాయం ముసలితనంలో వస్తుంది. సంతానం తల్లిదండ్రుల్ని ఆదుకుంటుంది. ఈ పరిస్థితులు కేవలం మానవులకు మాత్రమే సంభవిస్తాయి. అల్లాహ్ (త)కు ఇటువంటి లోపాలు, బలహీనతలు లేవు. ఆయనకు సంతానం అవసరం ఎంతమాత్రం లేదు అని ధృవీకరించబడింది.

*28.* దైవదూతలైనా సరే, నేను అల్లాహ్ కుమారుడను అని అంటే మేము వాడిని నరకంలో పడవేస్తాము. (జుఖ్రుఫ్-8 చూడండి.)

*29-30.* అంటే అవిశ్వాసులు ఆలోచించరా? ప్రారంభంలో భూమ్యాకాశాలు రెండు కలసి ఉండేవి. మేము వాటిని విడదీశాము. ఆకాశాలను పైకి ఎత్తాము. భూమిని పండించేదిగా ఉంచాము. ఈ వర్షాల, కాలువల నుండి ప్రతి ప్రాణికి జీవితం లభిస్తుంది. అంటే వీర్యం గర్భంలోకెళ్ళి స్థిరపడుతుంది. ఈ భూమిపై కొండలు, పర్వతాలు ఉండకపోతే ఇది అదురుతూ ఉండేది. స్థిరంగా ఉండేదికాదు. ప్రజల నివాసానికి యోగ్యంగా ఉండేది కాదు. భూమిపై మార్గాలను ఏర్పాటు చేశాము. ప్రజలరాకపోకలు సుఖంగా జరగాలని. (అహ్సనుల్ బయాన్)

*31.* మేము భూమిని నివాసయోగ్యంగా చేశాము. సూరె హిజ్ర్‌లో ఇలా పేర్కొన్నారు. "మేము ఆకాశాలను ప్రతి బహిష్కరించబడిన షైతాన్ నుండి రక్షించాము." (తైసీరుర్రహ్మాన్)

*33-34.* ఇది అవిశ్వాసులకు సమాధానంగా పేర్కొనబడింది. ఈ వాక్యంలో ప్రవక్త (స)ను గురించి అసభ్యంగా పలుకుతూ, వీడు ఎలాగైనా ఒకరోజు చావవలసిందే అని అవిశ్వాసులు అనేవారు. దీనికి అల్లాహ్ (త) ప్రతి ఒక్కరికీ చావు వస్తుందని, ప్రవక్తలకు కూడా తప్పదని, ఎందుకంటే అతను కూడా మానవుడే అని, మేము ఏ మానవునికీ శాశ్వత జీవితాన్ని ప్రసాదించలేదని, మీ గురించి పలుకుతున్నవారూ చావలసిందేనని ఓదార్చటం జరిగింది. మహాపురుషులను, మహాత్ములను అమరులుగా భావించే వారిని ఖండించటం జరిగింది. ఎందుకంటే వారు వారిలో దైవత్వం ఉందని భావించేవారు. 34వ వాక్యంలో కష్టాల ద్వారా, నష్టాల ద్వారా మిమ్మల్ని పరీక్షించడం జరుగుతుందని మీలో ఎవరు కృతజ్ఞులో, ఎవరు కృతఘ్నులో తెలుసుకోవటానికి ఇలా చేస్తామని, సహనం ఎవరు పాటిస్తారు, మరెవరు పాటించరు అనేది తేలిపోతుందని పేర్కొనటం జరిగింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

ఒక ఉల్లేఖనంలో ఇలా ఉంది: ప్రవక్త బద్ధ శత్రువైన నజ్ర్ బిన్ హారిస్ ఇంకా ఇతర అవిశ్వాసులు కలిసి దైవశిక్ష ఎప్పుడు వస్తుంది అని తొందరపడ్డారు. "మీరు సత్యవంతులే అయితే ఆ శిక్షను రప్పించండి" అని ప్రవక్త (స)ను, వారి అనుచరులను ఎగతాళి చేసేవారు. దీన్ని గురించే అల్లాహ్(త) సూచించాడు: మానవుడు తొందరపాటు గలవాడు. ఫలితంగా బద్ర్ యుద్ధంలో ఖురైష్ నాయకులు అవమానకరమైన మరణం చవిచూచారు. అయితే ప్రళయ శిక్ష కూడా చాలా చేరువలో ఉంది.

*40.* ఈ వాక్యంలో ప్రవక్త (స)ను వారు ఎగతాళి చేయడం పట్ల, ధిక్కరించడం పట్ల విచారపడవలదని ఓదార్చటం జరిగింది. ఇదేమీ కొత్త విషయం కాదని, అంతకు ముందు వచ్చిన ప్రవక్తల పట్ల కూడా ఇలాగే ప్రవర్తించటం జరిగిందని, చివరికి దైవశిక్ష వారిని చుట్టుముట్టిందని, అది వారిని నాశనం చేయడం ఖాయం అయింది. (అల్అన్ ఆమ్-34ను చూడండి.) (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

మీ చేష్టలు ఎలా ఉన్నాయంటే దైవశిక్ష మీపై ఏ సమయాన్నయినా రావచ్చు. దాన్నుండి మిమ్మల్ని ఎవరు రక్షించగలరు? అని హెచ్చరించబడింది. (అహ్సనుల్ బయాన్)

44. నేను కేవలం దైవవాణి ద్వారానే హెచ్చరించేవాణ్ణి, ఖుర్ఆన్ ద్వారానే మిమ్మల్ని హితబోధ చేస్తున్నాను. ఇదే నా బాధ్యత అని ప్రవక్త (స) వారితో అన్నారు. కాని చెవులు వినబడనివారు, కళ్ళు కనబడనివారు, మనసుపై తెరలు క్రమ్ముకున్నవారు ఖుర్ఆన్ యొక్క హితబోధను ఏమాత్రం గ్రహించలేకపోయారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

47. ఈ వాక్యంలో తౌరాతు గ్రంథ గుణాలు పేర్కొనబడ్డాయి. ఇది మూసాకు ఇవ్వబడింది. ఇందులో కూడా దైవభీతిపరులకు హితబోధ గలదు. దైవభీతిలేని వారు అల్లాహ్ గ్రంథం వైపు మరలరు. అలాంటప్పుడు దైవగ్రంథం వారి కొరకు సహాయకారి ఎలా కాగలదు. మేము మూసాకు మరియు హారూన్‌కు సత్యాసత్యాలను ప్రస్ఫుటపరిచే గ్రంథాన్ని ప్రసాదించాము. ఆ గ్రంథం దైవభీతిపరులకు వెలుగును, హితబోధను చేకూర్చుతుంది.
(అహ్సనుల్ బయాన్)

48-49. ఫుర్ఖాన్ అంటే తౌరాతు గ్రంథం. ఇది సత్యాసత్యాలను వేరుపరిచేది. అజ్ఞానంలో, అంధకారంలో కాగడాలా ఉపయోగపడేది. బనీ ఇస్రాయీల్‌లోని దైవభీతిపరులు దీని హితబోధను స్వీకరించేవారు. తమ ప్రభువు శిక్షకు భయపడేవారు. తీర్పుదినం పట్ల భీతిచెందేవారు. తీర్పుదినం నాడు తమను విచారించడం జరుగుతుందని, శిక్షపడుతుందని భయపడేవారు.

50. ఇబ్రాహీమ్‌కు దైవదౌత్యం కంటే ముందే బుద్ధిజ్ఞానాలు ప్రసాదించటం జరిగింది. వాటికి తగినవాడని, వాటిని సరైన విధంగా ఉపయోగిస్తాడని మాకు ముందే తెలుసు. (అహ్సనుల్ బయాన్)

51. రాతివిగ్రహాలు, చిత్రాలు, మూర్తులు, ఇబ్రాహీమ్ జాతి వారు వీటిని పూజించేవారు. (అహ్సనుల్ బయాన్)

అనువాదం : 52-83

52. అతను తన తండ్రితో, తన జాతివారితో ఇలా అన్నప్పటి సమయాన్ని గుర్తుకు తెచ్చుకో, "మీరు అమిత భయభక్తులు ప్రదర్శిస్తున్న ఈ విగ్రహాలు ఏమిటి?" 53. దానికి వారు ఇలా అన్నారు; "మా తాతముత్తాతలు వాటిని ఆరాధిస్తూ ఉండగా మేము చూసి ఉన్నాము." 54. అప్పుడతను, "మీరూ, మీ పెద్దలూ స్పష్టమైన మార్గభ్రష్టతకు గురయ్యారు" అని అన్నాడు. 55. అప్పుడు వారు "అసలు నీవు మాకు సత్యాన్ని బోధిస్తున్నావా? లేక పరిహాసమాడుతున్నావా?" అని అన్నారు. 56. అప్పుడతను ఇలా సమాధానమిచ్చాడు; "వాస్తవానికి భూమ్యాకాశాలకు ప్రభువైనవాడే మీ ప్రభువు. ఆయనే వాటిని సృష్టించాడు. నేను దీని గురించి సాక్ష్యం ఇస్తున్నాను. 57. అల్లాహ్ సాక్షిగా! తప్పకుండా మీరు లేనప్పుడు మీ విగ్రహాల పని పడతాను. 58. ఈ విధంగా అతను వాటిని ముక్కలు ముక్కలుగా చేసి వేసి పెద్ద విగ్రహాన్ని మాత్రం విడిచిపెట్టాడు. వారు దాన్ని విచారించటానికి. 59. వారు, "మా ఆరాధ్యులను ఇలా చేసిన వాడెవడో వాడు పరమ దుర్మార్గుడే" అని అన్నారు. 60. వారిలో కొందరు, "ఇబ్రాహీమ్ అనే పేరుగల యువకుడు వీటిని గురించి ప్రస్తావిస్తూ ఉండగా మేము

إِذْ قَالَ لِأَبِيهِ وَقَوْمِهِ مَا هَٰذِهِ التَّمَاثِيلُ
الَّتِي أَنتُمْ لَهَا عَاكِفُونَ ۝ قَالُوا وَجَدْنَا آبَاءَنَا
لَهَا عَابِدِينَ ۝ قَالَ لَقَدْ كُنتُمْ أَنتُمْ وَآبَاؤُكُمْ
فِي ضَلَالٍ مُّبِينٍ ۝ قَالُوا أَجِئْتَنَا بِالْحَقِّ أَمْ
أَنتَ مِنَ اللَّاعِبِينَ ۝ قَالَ بَل رَّبُّكُمْ رَبُّ
السَّمَاوَاتِ وَالْأَرْضِ الَّذِي فَطَرَهُنَّ وَأَنَا عَلَىٰ
ذَٰلِكُم مِّنَ الشَّاهِدِينَ ۝ وَتَاللَّهِ لَأَكِيدَنَّ
أَصْنَامَكُم بَعْدَ أَن تُوَلُّوا مُدْبِرِينَ ۝ فَجَعَلَهُمْ
جُذَاذًا إِلَّا كَبِيرًا لَّهُمْ لَعَلَّهُمْ إِلَيْهِ يَرْجِعُونَ ۝
قَالُوا مَن فَعَلَ هَٰذَا بِآلِهَتِنَا إِنَّهُ لَمِنَ الظَّالِمِينَ ۝
قَالُوا سَمِعْنَا فَتًى يَذْكُرُهُمْ يُقَالُ لَهُ إِبْرَاهِيمُ ۝ قَالُوا
فَأْتُوا بِهِ عَلَىٰ أَعْيُنِ النَّاسِ لَعَلَّهُمْ يَشْهَدُونَ ۝
قَالُوا أَأَنتَ فَعَلْتَ هَٰذَا بِآلِهَتِنَا يَا إِبْرَاهِيمُ ۝
قَالَ بَلْ فَعَلَهُ كَبِيرُهُمْ هَٰذَا فَاسْأَلُوهُمْ إِن كَانُوا
يَنطِقُونَ ۝ فَرَجَعُوا إِلَىٰ أَنفُسِهِمْ فَقَالُوا إِنَّكُمْ
أَنتُمُ الظَّالِمُونَ ۝ ثُمَّ نُكِسُوا عَلَىٰ رُءُوسِهِمْ لَقَدْ

విన్నాము" అని అన్నారు. 61. వారు ఇలా అన్నారు; "అయితే వాడిని అందరి ముందుకు పట్టుకురండి, ప్రజలు చూసుకుంటారు." 62. "ఓ ఇబ్రాహీమ్! మా ఆరాధ్యులను ఇలా చేసింది నీవేనా?" అని అడిగారు. 63. అతను, "వాస్తవం ఏమిటంటే వాటి ఈ నాయకుడే ఇదంతా చేశాడు. వాటినే అడగండి, అవి మాట్లాడ గలిగితే" అని అన్నాడు. 64. వారు తమ అంతరాత్మల వైపునకు మరలారు. ఇంకా, "స్వయంగా మీరే దుర్మార్గులు" అని చీవాట్లు పెట్టుకున్నారు. 65. ఆ తరువాత వారి బుద్ధి తలక్రిందులైంది. "ఇవి మాట్లాడ లేవని నీకు తెలుసు కదా?" అని అన్నారు. 66. అప్పుడు ఇబ్రాహీమ్ (అ), "అయితే మీరు అల్లాహ్‌ను వదలి మీకు లాభంగానీ, నష్టంగానీ కలిగించలేని వాటిని పూజిస్తున్నారా?" 67. మీపైనా, అల్లాహ్‌ను కాదని మీరు పూజించే ఆరాధ్యులపైనా ధూత్కారం కలుగుగాక! మీకు ఈ మాత్రం జ్ఞానం లేదా? అని అన్నాడు. 68. వారు ఇలా అన్నారు, "మీరు ఏదైనా చేయదలిస్తే, ఇతన్ని సజీవంగా దహనం చేయండి. మీ విగ్రహాలకు సహాయం చేయండి." 69. అప్పుడు మేము ఇలా ఆదేశించాము: "ఓ అగ్ని! చల్లగా, క్షేమకరంగా అయిపో ఇబ్రాహీమ్ కొరకు." 70. వారు ఇబ్రాహీమ్‌కు కీడు తలపెట్టారు. మేము వారిని అందరికంటే అధికంగా నష్టపోయినవారుగా చేసివేశాము. 71. మేము అతన్నీ, లూత్‌నూ కాపాడి, ప్రపంచ ప్రజల శుభాలను నిక్షేపించిన భూభాగం వైపునకు వారిని తీసుకొని పోయాము. 72. మేము అతనికి ఇస్హాఖ్‌ను ప్రసాదించాము. అదనంగా యాఖూబ్‌ను కూడా ఇచ్చాము, ప్రతీ ఒక్కరినీ మేము పుణ్యాత్ములుగా తీర్చిదిద్దాము. 73. మా ఆదేశానుసారం మార్గదర్శకత్వం వహించిన వారిని మేము నాయకులుగా చేశాము. మేము వారి వైపు సత్కార్యాలు చేయండనీ, నమాజ్‌ను స్థాపించండి అనీ, జకాత్ చెల్లించండి అనే దైవవాణిని పంపాము. వారు మమ్మల్నే ఆరాధించేవారు. 74. మేము లూత్‌కు అధికారాన్ని, జ్ఞానాన్ని ప్రసాదించాము. అసహ్యకరమైన చేష్టలు చేసే పట్టణం నుండి అతనికి విముక్తి ప్రసాదించాము. వాస్తవం ఏమిటంటే అది అతినీచమైన, హద్దులు మీరిన పాపిష్టి జాతి.

عَلِمْتَ مَا هٰٓؤُلَآءِ يَنْطِقُوْنَ ﴿٦٥﴾ قَالَ اَفَتَعْبُدُوْنَ
مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكُمْ شَيْـًٔا وَّلَا يَضُرُّكُمْ ﴿٦٦﴾
اُفٍّ لَّكُمْ وَلِمَا تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ ؕ اَفَلَا
تَعْقِلُوْنَ ﴿٦٧﴾ قَالُوْا حَرِّقُوْهُ وَانْصُرُوْٓا اٰلِهَتَكُمْ
اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ﴿٦٨﴾ قُلْنَا يٰنَارُ كُوْنِيْ بَرْدًا
وَّسَلٰمًا عَلٰٓى اِبْرٰهِيْمَ ﴿٦٩﴾ وَاَرَادُوْا بِهٖ كَيْدًا
فَجَعَلْنٰهُمُ الْاَخْسَرِيْنَ ﴿٧٠﴾ وَنَجَّيْنٰهُ وَلُوْطًا اِلَى
الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا لِلْعٰلَمِيْنَ ﴿٧١﴾ وَوَهَبْنَا
لَهٗٓ اِسْحٰقَ ؕ وَيَعْقُوْبَ نَافِلَةً ؕ وَكُلًّا جَعَلْنَا
صٰلِحِيْنَ ﴿٧٢﴾ وَجَعَلْنٰهُمْ اَئِمَّةً يَّهْدُوْنَ بِاَمْرِنَا
وَاَوْحَيْنَآ اِلَيْهِمْ فِعْلَ الْخَيْرٰتِ وَاِقَامَ الصَّلٰوةِ وَ
اِيْتَآءَ الزَّكٰوةِ ۚ وَكَانُوْا لَنَا عٰبِدِيْنَ ﴿٧٣﴾ وَلُوْطًا
اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا وَّنَجَّيْنٰهُ مِنَ الْقَرْيَةِ الَّتِيْ
كَانَتْ تَّعْمَلُ الْخَبٰٓئِثَ ؕ اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ
فٰسِقِيْنَ ﴿٧٤﴾ وَاَدْخَلْنٰهُ فِيْ رَحْمَتِنَا ؕ اِنَّهٗ مِنَ الصّٰلِحِيْنَ ﴿٧٥﴾
وَنُوْحًا اِذْ نَادٰى مِنْ قَبْلُ فَاسْتَجَبْنَا لَهٗ فَنَجَّيْنٰهُ
وَاَهْلَهٗ مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿٧٦﴾ وَنَصَرْنٰهُ
مِنَ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ؕ اِنَّهُمْ كَانُوْا
قَوْمَ سَوْءٍ فَاَغْرَقْنٰهُمْ اَجْمَعِيْنَ ﴿٧٧﴾ وَدَاوٗدَ وَ
سُلَيْمٰنَ اِذْ يَحْكُمٰنِ فِي الْحَرْثِ اِذْ نَفَشَتْ فِيْهِ
غَنَمُ الْقَوْمِ ۚ وَكُنَّا لِحُكْمِهِمْ شٰهِدِيْنَ ﴿٧٨﴾ فَفَهَّمْنٰهَا
سُلَيْمٰنَ ۚ وَكُلًّا اٰتَيْنَا حُكْمًا وَّعِلْمًا ؗ وَّسَخَّرْنَا
مَعَ دَاوٗدَ الْجِبَالَ يُسَبِّحْنَ وَالطَّيْرَ ؕ وَكُنَّا فٰعِلِيْنَ ﴿٧٩﴾
وَعَلَّمْنٰهُ صَنْعَةَ لَبُوْسٍ لَّكُمْ لِتُحْصِنَكُمْ مِّنْۢ
بَاْسِكُمْ ۚ فَهَلْ اَنْتُمْ شٰكِرُوْنَ ﴿٨٠﴾ وَلِسُلَيْمٰنَ
الرِّيْحَ عَاصِفَةً تَجْرِيْ بِاَمْرِهٖٓ اِلَى الْاَرْضِ الَّتِيْ
بٰرَكْنَا فِيْهَا ؕ وَكُنَّا بِكُلِّ شَيْءٍ عٰلِمِيْنَ ﴿٨١﴾ وَمِنَ
الشَّيٰطِيْنِ مَنْ يَّغُوْصُوْنَ لَهٗ وَيَعْمَلُوْنَ عَمَلًا دُوْنَ

ذٰلِكَ ۚ وَكُنَّا لَهُمْ حٰفِظِيْنَ ۝ وَ اَيُّوْبَ اِذْ
نَادٰى رَبَّهٗٓ اَنِّيْ مَسَّنِيَ الضُّرُّ وَ اَنْتَ اَرْحَمُ
الرّٰحِمِيْنَ ۝

75. మేము అతన్ని మా కారుణ్యంలోనికి చేర్చుకున్నాము. నిస్సందేహంగా అతడు పుణ్యాత్ముల లోనివాడు. 76. అదే విధంగా నూహ్‌నూ, అంతకు ముందు అతడు మమ్మల్ని వేడుకున్నప్పుడు మేము అతని ప్రార్థనను అంగీకరించాము. అతన్ని, అతని కుటుంబాన్ని తీవ్రమైన వ్యధ నుండి విముక్తి ప్రసాదించాము. 77. మా వాక్యాలు అసత్యాలని తిరస్కరించిన జాతి వారికి వ్యతిరేకంగా మేము అతనికి సహాయం చేశాము. నిస్సందేహంగా వారు పరమ దుష్టులు. అందువల్ల మేము వారందరినీ ముంచివేశాము. 78. అదే విధంగా మేము దావూద్‌నూ, సులైమాన్‌నూ అనుగ్రహించాము. వారు ఉభయులూ ఒక చేను వ్యాజ్యం విషయంలో తీర్పు ఇస్తున్నప్పటి సందర్భాన్ని గుర్తుకు తెచ్చుకో, రాత్రివేళ ఇతరుల మేకలు ఆ చేనులోకి వచ్చి మేశాయి. వారు తీర్పు ఇస్తున్నప్పుడు స్వయంగా మేము చూస్తూ ఉన్నాము. 79. అప్పుడు మేము సులైమాన్‌కు సరైన తీర్పును గురించి బోధించాము. వాస్తవంగా న్యాయాన్ని, జ్ఞానాన్ని మేము ప్రతి ఒక్కరికీ ప్రసాదించాము. దావూద్‌తోపాటు పర్వతాలను, పక్షులను మమ్మల్ని స్తుతించే కట్టుబాటు విధించాము. ఇలా చేసింది మేమే. 80. మేము అతనికి కవచాలు తయారు చేసే కళను మీ ప్రయోజనం కోసమూ, మిమ్మల్ని పరస్పర.హాని నుండి రక్షించే నిమిత్తమూ నేర్పాము. ఇప్పుడైనా మీరు కృతజ్ఞత చూపుతారా? 81. మేము విపరీతంగా వీచే గాలిని సులైమాన్ అధీనంలో ఉంచాము. అది అతని ఆజ్ఞ ప్రకారం మేము శుభాలను చేర్చిన భూభాగం వైపునకు పయనించేది. మేము సకల విషయాల పరిజ్ఞానం కలవారము. 82. మేము షైతానులలో చాలా మందిని అతనికి విధేయులుగా చేశాము. అవి అతని కొరకు సముద్రంలో మునిగి వచ్చేవి, అంతేకాక ఇంకా ఇతర సేవలు కూడా చేసేవి. వీరందరినీ కనిపెట్టి ఉండేది కూడా మేమే. 83. అదే విధంగా అయ్యూబ్‌ను కూడా, అతను తన ప్రభువును ఇలా వేడుకున్నప్పుడు, "నాకు వ్యాధి సోకింది. మరి నీవు కరుణామయులలోకెల్లా గొప్ప కరుణామయుడవు."

---

### 52-83. వాక్యాల వ్యాఖ్యానం

*52.* ఇబ్రాహీమ్ తన తండ్రినీ, తన జాతివారినీ ఈ రాళ్ళురప్పలు, ఈ మూర్తులు, విగ్రహాలు ఏమిటని, మీరు వీటిని ఎందుకు ఆరాధిస్తున్నారని, ఇవి లాభనష్టాలు కలిగించలేనివని, ఇవి మీ చేతుల మీదుగా తయారు చేయబడ్డాయని వీటిని ఆరాధించటం బుద్ధికందని విషయమని చెప్పారు. ఈనాడు కూడా చాలా మంది ముస్లిములు ఇలాంటి మూఢాచారాలలో నిమగ్నమయి ఉన్నారు. వారివద్ద నుండి వచ్చే సమాధానం ఒక్కటే, "మేము మా తాతముత్తాతలను ఇలా చేస్తూ ఉండగా చూశాము. మా ఇమాము ఇలా అన్నారు: మాకు ఖుర్‌ఆన్, హదీసులతో పనిలేదు." (అహ్‌సనుల్ బయాన్)

53. మీరూ మీ తాతముత్తాతలు అజ్ఞానాంధకారాల్లో మునిగి ఉన్నారు. మానవుడు లాభంగానీ, నష్టంగానీ చేకూర్చలేని విగ్రహాలను పూజిస్తున్నాడు. ఇంతకంటే బుద్ధిహీనత మరేదైనా ఉందా?

54. అంటే నేను మీతో హాస్యం ఆడటం లేదు. నేను పొందిన జ్ఞానాన్ని గురించి మీకు నేను తెలియజేస్తున్నాను. అదేమిటంటే మీ ఆరాధ్యుడు ఈ విగ్రహాలు కావు. భూమ్యాకాశాల సృష్టికర్త మాత్రమే మీ ప్రభువు. (అహ్‌సనుల్ బయాన్)

55. ఇబ్రాహీమ్ తన బోధనను కొనసాగిస్తూ ఈ విశ్వాన్ని సృష్టించిన వాడే నా ప్రభువు, ఆయనే సంరక్షిస్తున్నాడు. ఇబ్రాహీమ్ తన మనసులో ఊహించుకున్నారు. లేదా ప్రక్కవారు విన్నట్లు అన్నారు. (అహ్‌సనుల్ బయాన్)

ఉల్లేఖన కర్తలు ఇలా వ్రాస్తున్నారు: "పండుగ రోజు వచ్చింది. జాతివారు ఇబ్రాహీమ్‌ని ఆహ్వానించారు. కాని రానని సమాధానమిచ్చాడు. మీరు వెళ్ళిన తర్వాత బహుదైవారాధనను తొలగించటానికి క్రియాత్మకంగా ప్రయత్నిస్తాను అని ఊహించుకున్నారు. విగ్రహాలన్నిటినీ ముక్కలుముక్కలుగా చేసివేసి పెద్ద విగ్రహాన్ని మాత్రం వదలివేశాడు.

దానిచేతిలో గొడ్డలిని పెట్టివేశాడు ఆ విగ్రహాన్ని ప్రశ్నించాలని.అంతా తెలుసుకున్న ప్రజలు పరస్పరం చీవాట్లు పెట్టుకున్నారు. (తైసీరుర్రహ్మాన్) (అహ్సనుల్ బయాన్)

వారు తాము చేస్తున్నది మహాపాపం అని పశ్చాత్తాపం చెంది వెంటనే మరలాలని నిర్ణయించుకునే బదులు ఇబ్రాహీమ్‌కి వ్యతిరేకంగా భయంకరమైన కుట్రపన్నారు. అతన్ని అగ్నికి ఆహుతి చేయాలని ఏర్పాట్లు ప్రారంభించారు. చాలా పెద్దమంటను రగిలించి ఆ అగ్నిజ్వాలల్లో ఇబ్రాహీమ్‌ని విసిరారు. అప్పుడు అల్లాహ్ (త) వెంటనే అగ్నిని చల్లగా, సురక్షితంగా అవడమని ఆదేశించాడు. ఇదొక గొప్ప మహిమ. ఈ విధంగా అల్లాహ్ తన దాసున్ని శత్రువులబారి నుండి కాపాడాడు. (అహ్సనుల్ బయాన్)

ఆ తరువాత లూత్‌కు అల్లాహ్ (త) వివేకాన్ని, జ్ఞానాన్ని ప్రసాదించాడు. ఇబ్రాహీమ్ (అ) సంతానం కొరకు అల్లాహ్‌ను ప్రార్థించారు. పిమ్మట సారాకు ఇస్‌హాఖ్ (అ) జన్మించారు. ఇస్‌హాక్‌కు యాకూబ్ జన్మించారు. వీరందరూ తమ సృష్టికర్తకే విధేయులై ఉండేవారు.

72. ఏ విధంగా కొండలు, పక్షులు దావూద్ అధీనంలో ఉండేవో, అదే విధంగా సులైమాన్‌కు కూడా కొన్ని మహిమలు ఇవ్వబడ్డాయి. వీరు తమ సభికులతో సహా పీటపై కూర్చుని ఎక్కడ కోరితే అక్కడకు వెళ్ళేవారు. వీరంద రినీ అల్లాహ్ (త) సన్మార్గ నాయకులుగా నియమించాడు. వీరందరూ దైవవాణిని అనుసరించి మంచిని ఆదేశించేవారు. సత్కార్యాలు చేసేవారు. నమాజును స్థాపించేవారు. జకాత్ చెల్లించేవారు. తమ ప్రభువు ప్రార్థనలో నిమగ్నమయి ఉండేవారు. అల్లాహ్ (త) లూత్‌కు దైవదౌత్యాన్ని, సరళమార్గాన్ని ప్రసాదించాడు. ప్రజల్లో తీర్పు ఇచ్చే సామర్థ్యాన్ని ప్రసాదించాడు. లూత్ సద్దూమ్ ప్రాంతంలో దైవసందేశ ప్రచారం చేసేవారు. కాని అక్కడి ప్రజలు తమ పాపకార్యాలను, అకృత్యాలను వదలటానికి సిద్ధం కాలేదు. అప్పుడు అల్లాహ్ (త) విశ్వాసులను తీసుకొని అక్కడి నుండి వెళ్ళిపొమ్మని ఆదేశించాడు. ఆ తరువాత అక్కడి ప్రజలను వారి స్వలింగసంపర్కం, దోపిడికి ప్రతీకారంగా వారిని సర్వనాశనం చేశాడు.

ఉల్లేఖనకర్తల ప్రకారం ఇక్కడ 7 పట్టణాలుండేవి. వీటిలో 6 పట్టణాలను అల్లాహ్ సర్వనాశనం చేశాడు. లూత్ (అ) ఉంటున్న పట్టణాన్ని వదలివేశాడు. విధేయత, దైవభీతివల్ల దైవకారుణ్యం లభిస్తుంది. నీచత్వం, ధిక్కారం, దైవకారుణ్యానికి దూరం చేస్తాయి. సజ్జనుల్లో అధికంగా అందరికంటే దైవప్రవక్తలే దైవభీతి కలిగి ఉంటారు. (అన్‌నహ్ల్-19)ని చూడండి.

75-78. నూహ్ (అ) కూడా అల్లాహ్ ప్రవక్తల్లోని ఒక గొప్ప ప్రవక్త. ఇతనికి 40 సంవత్సరాల వయస్సులో దైవదౌత్యం లభించింది. ఆ తరువాత అతను 950 సంవత్సరాల వరకు తన జాతిలో దైవసందేశ ప్రచారం చేశారు. కాని వారి జాతి కూడా అహంకారానికి, ధిక్కారానికి పాల్పడింది. అప్పుడు అతను తన జాతిని శపించారు. (నూహ్-26)ని చూడండి.

దావూద్ (అ) కూడా దైవప్రవక్తల్లోని ఒకరు. అల్లాహ్ (త) వీరికి తన ప్రత్యేక కారుణ్యాన్ని ప్రసాదించాడు. సులైమాన్ దావూద్ కుమారులు అల్లాహ్ (త) వీరిద్దరికీ న్యాయపరిజ్ఞానం ప్రసాదించాడు. దావూద్(అ) చాలా మనోహరంగా అల్లాహ్‌ను స్తుతించేవారు. అది విని పక్షులు, జంతువులు, ఇతర ప్రాణులు దైవస్తోత్రంలో నిమగ్నమయి పోయేవి. (అహ్సనుల్ బయాన్)

అంటే ఏది జరిగినా దాన్ని చేసేవారము మేమే. దావూద్ (అ)కు అల్లాహ్ (త) ఆయుధాలు తయారుచేసే పరిజ్ఞా నాన్ని ప్రసాదించాడు. ఇతను ఇనుముతో ఆయుధాలు తయారు చేసేవారు. గాలి సులైమాన్ అధీనంలో ఉండేది. ఇతను గాలి ద్వారా ప్రయాణం చేసేవారు. జిన్నాతులు కూడా అతని అధీనంలో ఉండేవి. అతని అనుమతితో అవి సముద్రంలో సంచరించేవి. ముత్యాలు, రత్నాలు, వజ్రాలు తీసుకొనివచ్చేవి. వాటిని భవన నిర్మాణంలో ఉపయో గించేవి. (అహ్సనుల్ బయాన్) (సాద్-144) ని చూడండి. ఖుర్ఆన్‌లో అయ్యూబ్ (అ)ని సహనశీలుడుగా పేర్కొన బడింది. అంటే కఠిన పరీక్షల్లో కూడా అతను సహనం పాటించారు. దైవం పట్ల కృతజ్ఞతాభావంతో మెలిగేవారు. అల్లాహ్ (త) అతనికి సంతానాన్ని, ధనాన్ని ప్రసాదించాడు. పరీక్షించే నిమిత్తం వాటికి దూరం చేశాడు. చివరికి తీవ్ర అనారోగ్యానికి గురిచేసి సుమారు 18 సంవత్సరాలపాటు కఠిన పరీక్షలకు గురిచేశాడు. చివరికి అతని విన్నపం స్వీకరించబడింది. చివరికి ఆరోగ్యం, సంతానం, ధనం తిరిగి ఇవ్వబడ్డాయి.

اقْتَرَبَ

فَاسْتَجَبْنَا لَهٗ فَكَشَفْنَا مَا بِهٖ مِنْ
ضُرٍّ وَّاٰتَيْنٰهُ اَهْلَهٗ وَمِثْلَهُمْ مَّعَهُمْ رَحْمَةً مِّنْ
عِنْدِنَا وَذِكْرٰى لِلْعٰبِدِيْنَ ﴿۸۴﴾ وَاِسْمٰعِيْلَ وَ
اِدْرِيْسَ وَذَا الْكِفْلِ ؕ كُلٌّ مِّنَ الصّٰبِرِيْنَ ﴿۸۵﴾
وَاَدْخَلْنٰهُمْ فِيْ رَحْمَتِنَا ؕ اِنَّهُمْ مِّنَ الصّٰلِحِيْنَ ﴿۸۶﴾
وَذَا النُّوْنِ اِذْ ذَّهَبَ مُغَاضِبًا فَظَنَّ اَنْ لَّنْ
نَّقْدِرَ عَلَيْهِ فَنَادٰى فِي الظُّلُمٰتِ اَنْ لَّاۤ اِلٰهَ
اِلَّاۤ اَنْتَ سُبْحٰنَكَ ۖ اِنِّيْ كُنْتُ مِنَ الظّٰلِمِيْنَ ﴿۸۷﴾
فَاسْتَجَبْنَا لَهٗ ۙ وَنَجَّيْنٰهُ مِنَ الْغَمِّ ؕ وَكَذٰلِكَ
نُـْۨجِي الْمُؤْمِنِيْنَ ﴿۸۸﴾ وَزَكَرِيَّاۤ اِذْ نَادٰى رَبَّهٗ
رَبِّ لَا تَذَرْنِيْ فَرْدًا وَّاَنْتَ خَيْرُ الْوٰرِثِيْنَ ﴿۸۹﴾
فَاسْتَجَبْنَا لَهٗ ۫ وَوَهَبْنَا لَهٗ يَحْيٰى وَاَصْلَحْنَا لَهٗ
زَوْجَهٗ ؕ اِنَّهُمْ كَانُوْا يُسٰرِعُوْنَ فِي الْخَيْرٰتِ وَ
يَدْعُوْنَنَا رَغَبًا وَّرَهَبًا ؕ وَكَانُوْا لَنَا خٰشِعِيْنَ ﴿۹۰﴾
وَالَّتِيْۤ اَحْصَنَتْ فَرْجَهَا فَنَفَخْنَا فِيْهَا مِنْ رُّوْحِنَا
وَجَعَلْنٰهَا وَابْنَهَاۤ اٰيَةً لِّلْعٰلَمِيْنَ ﴿۹۱﴾ اِنَّ هٰذِهٖۤ
اُمَّتُكُمْ اُمَّةً وَّاحِدَةً ۖ وَّاَنَا رَبُّكُمْ فَاعْبُدُوْنِ ﴿۹۲﴾
وَتَقَطَّعُوْۤا اَمْرَهُمْ بَيْنَهُمْ ؕ كُلٌّ اِلَيْنَا رٰجِعُوْنَ ﴿۹۳﴾ ع
فَمَنْ يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ وَهُوَ مُؤْمِنٌ فَلَا كُفْرَانَ
لِسَعْيِهٖ ۚ وَاِنَّا لَهٗ كٰتِبُوْنَ ﴿۹۴﴾ وَحَرٰمٌ عَلٰى قَرْيَةٍ
اَهْلَكْنٰهَاۤ اَنَّهُمْ لَا يَرْجِعُوْنَ ﴿۹۵﴾ حَتّٰۤى اِذَا فُتِحَتْ
يَاْجُوْجُ وَمَاْجُوْجُ وَهُمْ مِّنْ كُلِّ حَدَبٍ يَّنْسِلُوْنَ ﴿۹۶﴾
وَاقْتَرَبَ الْوَعْدُ الْحَقُّ فَاِذَا هِيَ شَاخِصَةٌ
اَبْصَارُ الَّذِيْنَ كَفَرُوْا ؕ يٰوَيْلَنَا قَدْ كُنَّا فِيْ
غَفْلَةٍ مِّنْ هٰذَا بَلْ كُنَّا ظٰلِمِيْنَ ﴿۹۷﴾ اِنَّكُمْ وَمَا
تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ حَصَبُ جَهَنَّمَ ؕ اَنْتُمْ لَهَا
وٰرِدُوْنَ ﴿۹۸﴾ لَوْ كَانَ هٰۤؤُلَاۤءِ اٰلِهَةً مَّا وَرَدُوْهَا ؕ

అనువాదం : 84 - 112

84. వెంటనే మేము అతని ప్రార్థనను అంగీకరించాము. ఇంకా, అతనికి అంటుకున్న వ్యాధిని నివారించాము. అతని కుటుంబ సభ్యులను తిరిగి ఇవ్వటమే కాకుండా వారితోపాటు ఇంకా అంతమందిని కూడా ఇచ్చాము. మా ప్రత్యేక అనుగ్రహంగా ఎందుకంటే అది భక్తులకు నిదర్శనంగా ఉండాలని. 85. అదే విధంగా ఇస్మాయీల్‌కూ, ఇద్రీస్‌కూ, జుల్‌కిఫ్ల్‌కూ ప్రసాదించాము. వీరిలో ప్రతి ఒక్కరూ సహనంగలవారు. 86. వీరందరినీ మేము మా కారుణ్యంలోనికి ప్రవేశింపజేశాము. నిస్సందేహంగా వీరందరూ పుణ్యాత్ములే. 87. అదే విధంగా చేపవాడిని కూడా. అతను కోపంగా వెళ్ళిపోయి నప్పుడు మేము దానికి కారణం అడగబోమని అతడు భావించాడు. చివరకు అతను అంధకారమైన చీకట్ల నుండి ఇలా మొరపెట్టుకున్నాడు; "నీవు తప్ప ఆరాధ్యుడు లేనే లేడు. నీవు పరిశుద్ధుడవు. నిస్సందేహంగా నేను అపరాధిని." 88. మేము వెంటనే అతని ప్రార్థనను అంగీకరించాము. అతనికి దుఃఖం నుండి విముక్తి ప్రసాదించాము. ఈ విధంగా విశ్వాసులను మేము రక్షిస్తూ ఉంటాము. 89. అదే విధంగా జకరియ్యాను కూడా. అప్పుడు అతను తన ప్రభువును ఇలా వేడుకున్నాడు; "నా ప్రభూ! నన్ను ఒంటరిగా విడిచిపెట్టకు, నీవే సరైన వారసుడవు." 90. మేము అతని ప్రార్థనను అంగీకరించాము. మరియు అతనికి యహ్యాను ప్రసాదించాము. అతని కొరకు అతని భార్యను యోగ్యురాలుగా చేశాము. వారు సత్కార్యాల్లో చురుకుగా పాల్గొనేవారు మరియు భయభక్తులతో మమ్మల్ని ప్రార్థించేవారు. మాపట్ల భయభీతులతో ఉండేవారు. 91. అదే విధంగా తన శీలాన్ని కాపాడుకున్న ఆ మహిళను కూడా. మేము మా ఆత్మ నుండి ఆమెలో ఊదాము. ఆమెనూ, ఆమె కుమారుణ్ణీ సర్వప్రపంచానికి ఒక సూచనగా చేశాము. 92. మీ ఈ సంఘం వాస్తవానికి ఒకే ఒక సంఘం. మరియు నేనే మీ ప్రభువును. కనుక మీరు నన్నే ఆరాధించండి. 93. కాని వారు తమ ధర్మాన్ని ముక్కలు ముక్కలుగా చేసుకున్నారు. అయితే వారందరూ మా వైపుకు రావలసినవారే. 94. మరియు విశ్వాసిగా ఉండి సత్కార్యాలు చేసేవాడి సత్కార్యాల పట్ల నిరాదరణ జరుగదు. వాటిని మేమే వ్రాస్తున్నాము. 95. మేము నాశనం చేసిన నగరం మళ్ళీ తిరిగి

وَكُلٌّ فِيهَا خَالِدُونَ ﴿٩٩﴾ لَهُمْ فِيهَا زَفِيرٌ وَهُمْ
فِيهَا لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾ إِنَّ الَّذِينَ سَبَقَتْ لَهُمْ مِنَّا
الْحُسْنَىٰ أُولَٰئِكَ عَنْهَا مُبْعَدُونَ ﴿١٠١﴾ لَا يَسْمَعُونَ
حَسِيسَهَا وَهُمْ فِي مَا اشْتَهَتْ أَنْفُسُهُمْ
خَالِدُونَ ﴿١٠٢﴾ لَا يَحْزُنُهُمُ الْفَزَعُ الْأَكْبَرُ وَتَتَلَقَّاهُمُ
الْمَلَائِكَةُ هَٰذَا يَوْمُكُمُ الَّذِي كُنْتُمْ تُوعَدُونَ ﴿١٠٣﴾
يَوْمَ نَطْوِي السَّمَاءَ كَطَيِّ السِّجِلِّ لِلْكُتُبِ ۚ كَمَا
بَدَأْنَا أَوَّلَ خَلْقٍ نُعِيدُهُ ۚ وَعْدًا عَلَيْنَا ۚ إِنَّا
كُنَّا فَاعِلِينَ ﴿١٠٤﴾ وَلَقَدْ كَتَبْنَا فِي الزَّبُورِ مِنْ
بَعْدِ الذِّكْرِ أَنَّ الْأَرْضَ يَرِثُهَا عِبَادِيَ الصَّالِحُونَ ﴿١٠٥﴾
إِنَّ فِي هَٰذَا لَبَلَاغًا لِقَوْمٍ عَابِدِينَ ﴿١٠٦﴾ وَمَا أَرْسَلْنَاكَ إِلَّا
رَحْمَةً لِلْعَالَمِينَ ﴿١٠٧﴾ قُلْ إِنَّمَا يُوحَىٰ إِلَيَّ أَنَّمَا
إِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ ۖ فَهَلْ أَنْتُمْ مُسْلِمُونَ ﴿١٠٨﴾
فَإِنْ تَوَلَّوْا فَقُلْ آذَنْتُكُمْ عَلَىٰ سَوَاءٍ ۖ وَإِنْ
أَدْرِي أَقَرِيبٌ أَمْ بَعِيدٌ مَا تُوعَدُونَ ﴿١٠٩﴾ إِنَّهُ
يَعْلَمُ الْجَهْرَ مِنَ الْقَوْلِ وَيَعْلَمُ مَا تَكْتُمُونَ ﴿١١٠﴾
وَإِنْ أَدْرِي لَعَلَّهُ فِتْنَةٌ لَكُمْ وَمَتَاعٌ إِلَىٰ
حِينٍ ﴿١١١﴾ قَالَ رَبِّ احْكُمْ بِالْحَقِّ ۗ وَرَبُّنَا الرَّحْمَٰنُ
الْمُسْتَعَانُ عَلَىٰ مَا تَصِفُونَ ﴿١١٢﴾

ఏర్పడటం అసంభవం. 96. చివరకు యాజూజ్, మాజూజ్‌లు విడిచి పెట్టబడినప్పుడు, వారు ప్రతి ఎత్తయిన ప్రదేశం నుండి బయల్పడినప్పుడు, 97. సత్యవాగ్దానం సమీపించినప్పుడు హఠాత్తుగా విచ్చుకున్న అవిశ్వాసుల కనుగుడ్లు విచ్చుకున్నట్లుగానే ఉండి పోతాయి. అప్పుడు వారు ఇలా విలపిస్తారు, "అయ్యో మా దౌర్భాగ్యం! మేము ఈ విషయంలో అశ్రద్ధగా ప్రవర్తించాము. మేము నిజంగా అపరాధులమే. 98. నిస్సందేహంగా మీరూ, అల్లాహ్‌ను వదలి మీరు పూజించేవారు. నరకానికి ఇంధనం అవుతారు. మీరు అక్కడికే చేరవలసి ఉంది. 99. ఒకవేళ వారు సత్య ఆరాధ్యులే అయితే, వారు అక్కడకు పోయేవారుకారు. ఇక వారందరూ అందులోనే శాశ్వతంగా ఉండేవారే. 100. అక్కడ వారికి భయంకరమైన అరుపులే మిగులుతాయి. వారు అందులో వినే స్థితిలో ఉండరు. 101. ఇక మా తరుపున మేలు కలుగుతుందని ముందే వాగ్దానం ఇవ్వబడిన ప్రజలు దీనికి దూరంగా ఉంచబడతారు. 102. దాని రెప్పపాటు శబ్దాన్ని కూడా వారు వినరు. వారు ఎల్లప్పుడూ తమ మనోకాంక్షలను తీర్చుకోవటంలో నిమగ్నమయి ఉంటారు. 103. విపరీతమైన కలవరపాటుకు గురిచేసే ఆ సమయం వారిని ఏ మాత్రం దుఃఖానికి గురిచేయదు. దైవదూతలు ఎదురొచ్చి వారికి, "మీకు వాగ్దానం చేయబడిన మీ దినం ఇదే" అని స్వాగతం పలుకుతారు. 104. ఆ రోజు మేము ఆకాశాన్ని చిట్టాలవలే చుట్టి వేస్తాము. మేము మొదట సృష్టించినట్లే మళ్ళీ దానిని తిరిగి చేస్తాము. అది మాపై ఉన్న తప్పనిసరి బాధ్యత. మేము ఈ పనిని తప్పకుండా చేయవలసిందే. 105. మేము జబూర్‌లో హితబోధ చేసిన తరువాత సజ్జనులైన మా దాసులే భూమికి వారసులౌతారని వ్రాసి పెట్టాము. 106. భక్తుల కొరకు ఇందులో గొప్ప సమాచారం ఉన్నది. 107. ఓ ప్రవక్తా! మేము నిన్ను మానవులందరికీ కారుణ్యంగా పంపాము. 108. ఇలా అను, "నా వద్దకు, మీ దేవుడు కేవలం ఒక్కడే" అని మాత్రమే. దైవవాణి వస్తుంది, ఇప్పుడైనా మీరు విధేయత చూపుతారా? 109. ఒకవేళ వారు విముఖత చూపితే, ఇలా అను; "నేను బహిరంగంగా మిమ్మల్ని హెచ్చరించాను. అయితే మీకు వాగ్దానం చేయబడుతూ ఉన్న విషయం దగ్గరగా ఉందో, దూరంగా ఉందో నాకు తెలియదు. 110. బిగ్గరగా పలికే మాటలను కూడా అల్లాహ్ తెలుసుకుంటాడు. మీరు రహస్యంగా పలికే మాటలను కూడా ఆయన తెలుసుకుంటాడు. 111. ఇది మీ కొరకు ఒక పరీక్షగా, ఒక నిర్ణీత గడువు వరకు జీవిత సామాగ్రి ఇవ్వబడిందని నేను భావిస్తున్నాను. 112. చివరకు దైవప్రవక్త ఇలా అన్నారు: "ఓ నా ప్రభూ! సత్యం ఆధారంగా తీర్పు ఇవ్వు. ప్రజలారా! కరుణామయుడైన మా ప్రభువే మీరు కల్పించే విషయాల బారి నుండి మమ్మల్ని రక్షిస్తాడని మేము నమ్ముతున్నాము.

**84-112. వాక్యాల వ్యాఖ్యానం**

ఇస్మాయీల్ మరియు జుల్ కిఫ్ల్ ఇద్దరూ దైవప్రవక్తలే. ఇస్మాయీల్ అంటే ఇబ్రాహీమ్ కుమారుడు. వీరి మరియు ఇద్రీస్ గురించి సూరె మర్యమ్‌లో ప్రస్తావించబడింది. వీరందరూ సహనశీలురుగా పేర్కొనబడ్డారు. కష్టనష్టాలపై, అనారోగ్యాలపై, సమస్యలపై సహనంపాటించేవారు. పాపకార్యాలకు దూరంగా ఉండేవారు. ఈ ముగ్గురికీ అల్లాహ్ (త) దైవదౌత్యం ప్రసాదించాడు. అందువల్లే వీరు దైవం దృష్టిలో ఉన్నతులుగా పేర్కొనబడ్డారు.

(తైసీరుర్రహ్మాన్) (ఇబ్నెకసీర్)

జున్నూన్ అంటే యూనుస్ (అ) అని అర్థం. నూన్ అంటే చేప. అల్లాహ్ ఆదేశం వల్ల చేప అతన్ని మ్రింగింది. ఇతన్ని మూసల్ ప్రాంతంలో నేన్వా ప్రజల వైపునకు ప్రవక్తగా పంపడం జరిగింది. ఇతనికి న్యాయాన్ని, ధర్మాన్ని నైతికవిలువలను బోధించమని బాధ్యత ఇవ్వబడింది. కాని వారు ఆయన బోధనలను తిరస్కరించారు. రోజురోజుకూ వారి అకృత్యాలు పెరిగిపోయాయి. చివరికి వారిని హెచ్చరించడం జరిగింది. యూనుస్ (అ) అక్కడి నుండి బయలుదేరి బైతుల్ ముఖద్దస్ చేరుకున్నారు. (అహ్సనుల్ బయాన్)

యూనుస్ (అ) తన జాతివారి అవిశ్వాసం వల్ల అసహ్యించుకున్నారు. అయితే అల్లాహ్ (త) ఆదేశం కొరకు ఎదురు చూడకుండా నేన్వా నుండి వెళ్ళిపోయారు. అందువల్లే అతన్ని అత్యాచారి అని పేర్కొనబడింది.

(తైసీరుర్రహ్మాన్)

ఒకటి రాత్రివేళ, రెండు సముద్రంలో, మూడు చేప కడుపులో. మేము యూనుస్ విన్నపాన్ని స్వీకరించాము. అతన్ని చేపకడుపు నుండి కాపాడాము. అంతేకాదు ఎవరు ప్రార్థించినా అల్లాహ్ (త) తప్పకుండా కాపాడుతాడు. ఒక హదీసులో ఇలా ఉంది: "ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: ఎవరైనా సరే, "లాయిలాహ ఇల్లా అన్త సుబ్‌హానక ఇన్నీ కున్తు మినజ్జాలిమీన్" అని ప్రార్థిస్తే అల్లాహ్ తప్పకుండా విన్నపాన్ని అంగీకరిస్తాడు. (అహ్సనుల్ బయాన్)

జకరియా (అ) ముసలితనంలో సంతానం కొరకు ప్రార్థిస్తే అల్లాహ్ (త) అతనికి సంతానం ప్రసాదించాడు. దీని గురించి వివరంగా సూరె ఆలిఇమ్రాన్ మరియు సూరె తాహాలో ఉంది. అతని భార్య గొడ్రాలు అయినప్పటికీ అల్లాహ్ తన మహిమవల్ల ఆమెకు సంతాన భాగ్యం ప్రసాదించాడు. వారికి యహ్యాను ప్రసాదించాడు. అంటే అల్లాహ్ సన్నిధిలో అనుకువతో, వినమ్రతతో, విధేయతలతో ప్రార్థించాలి, విన్నవించుకోవాలి. (అహ్సనుల్ బయాన్)

ప్రవక్త (స)కు, ముస్లిములకు ఆదర్శప్రాయులైన ప్రవక్తల్లో జకరియా (అ) ఒకరు.

మర్యమ్ మరియు ఈసా (అ) వృత్తాంతాల్లో అల్లాహ్ యొక్క ఆశ్చర్యకరమైన సూచనలు ఇమిడి ఉన్నాయి. అందువల్లే వారి గురించి ఇక్కడ ప్రస్తావించటం జరిగింది. ఈమె ఏనాడూ ధర్మవ్యతిరేకమైన కార్యానికి పాల్పడలేదు. మరియు తన్నుతాను అల్లాహ్ ఆరాధనకు అంకితం చేసుకున్నారు. యుక్తవయస్సుకు చేరినా వివాహం పట్ల ఈమె శ్రద్ధ చూపలేదు. అల్లాహ్ (త) తండ్రి లేకుండా ఆమెకు ఈసా (అ)ను ప్రసాదించాలని నిర్ణయించుకున్నప్పుడు, జిబ్రయీల్ (అ) ఆమె గుండెలపై ఊదారు. దైవానుగ్రహం వల్ల ఆమెకు ఈసా (అ) జన్మించారు. (తైసీరుర్రహ్మాన్)

ఈసా (అ) పసితనంలోనే ప్రజలతో మాట్లాడారు. ప్రవక్త అయిన తరువాత దైవానుగ్రహం వల్ల మృతులకు జీవం పోశారు. కుష్టివ్యాధిని నయం చేశారు. బట్టతల వ్యాధిగల వారికి వెంట్రుకలు తెప్పించారు.

(అహ్సనుల్ బయాన్)

92. మీ ధర్మం ఒకే ఒక్క ధర్మం. వచ్చిన ప్రవక్తలందరూ ఈ ఒక్క ధర్మాన్ని గురించే బోధించారు. తల్లులు వేరైనా తండ్రి ఒక్కడే. (అహ్సనుల్ బయాన్)

విశ్వప్రభువునే ఆరాధించాలి. ఇదే ప్రవక్తలందరి సందేశం. (తైసీరుర్రహ్మాన్)

95. అల్లాహ్ (త) విగ్రహారాధకులను, అవిశ్వాసులను ఇహలోకంలోనే నాశనం చేసి వేస్తాడు. తీర్పుదినం నాడు వారు తప్పకుండా తమ ప్రభువు ముందు విచారణ నిమిత్తం రప్పించబడతారు. (తైసీరుర్రహ్మాన్)

96. యాజూజ్ మాజూజ్‌ల గురించి సూరె కహఫ్‌లో క్లుప్తంగా పేర్కొనబడింది. వీరు ఈసా (అ) కాలంలో తీర్పుదినానికి సమీపంలో ఉద్భవిస్తారు. వీరు ప్రపంచం నలువైపులా వ్యాపిస్తారు. ప్రతి వైపునుండి వీరు పరిగెత్తుతూ వస్తారు. (అహ్సనుల్ బయాన్)

తీర్పు దినం నాడు మానవులు, జిన్నులు అల్లాహ్ వైపు మరలుతారు. జుల్‌ఖర్నయిన్ ఏర్పాటు చేసిన ఆ అడ్డుగోడ యాజూజ్ మాజూజ్‌ల కోసం తొలగించబడుతుంది. వారు అన్నివైపులా అతివేగంగా వ్యాపిస్తారు. ఎటువెళ్ళినా అక్కడ వినాశనాన్ని సృష్టిస్తారు. వారిని ఎవరూ ఎదుర్కొనలేరు. తీర్పుదినం తప్పకుండా వస్తుంది. ఇది అల్లాహ్ సత్యవాగ్దానం. (తైసీరుర్రహ్మాన్)

97. తీర్పుదినం నాడు అవిశ్వాసుల చూపులు వాలిపోయి ఉంటాయి. భయంతో వణుకుతూ ఉంటారు. ఇంకా ఇలా అంటూ ఉంటారు; "అయ్యో మా దౌర్భాగ్యం! ఈ సమయానికి సిద్ధపడే బదులు నిర్లక్ష్యంగా వ్యవహరించాము. తీర్పుదినం రానున్నదని మాకు నమ్మకమే లేకుండా పోయింది. మమ్మల్ని మేమే నష్టానికి గురిచేసుకున్నాము. కాని ఆనాడు పశ్చాత్తాపపడటం, విచారించటం ఏమాత్రం వారికి లాభం చేకూర్చదు. (తైసీరుర్రహ్మాన్)

98. అంటే మీరూ మీ ఈ ఆరాధ్యులు నరకంలోనికి వెళ్ళండి. రాళ్ళు, విగ్రహాలు, మూర్తులు ఇవన్నీ నిర్జీవులు వీటిని పూజించేవారిని అవమానపరచటానికి వేయబడతాయి. వారు వీటిని సహాయకులుగా రక్షకులుగా భావించేవారు. (అహ్సనుల్‌బయాన్)

నరకవాసులు నరకశిక్షను భరించలేక భయంకరమైన కేకలు, అరుపులు పెడుతుంటారు. అయితే నరకం వికృతంగా గర్జిస్తూ ఉంటుంది. అందువల్ల వారి అరుపులు కేకలు ఏమాత్రం వినబడవు. (తైసీరుర్రహ్మాన్)

101. ఈ వాక్యంలో విశ్వాసుల గురించి ప్రస్తావించబడింది. అదృష్టవంతులై సత్కార్యాలు చేసిన వారిని నరకానికి దూరంగా ఉంచడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

102. వీరు స్వర్గంలో తాము కోరింది అనుభవిస్తూ ఉంటారు. తీర్పు మైదానం కొరకు రెండవసారి శంఖం ఊదబడినప్పుడు వీరు ఏమాత్రం కంగారుపడరు. దైవదూతలు వీరికి స్వాగతం పలుకుతారు. శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఇంకా ఇలా అంటారు: "ఇదే మీ సంతోష దినం, మీ సత్కార్యాలకు ప్రతిఫలం దక్కుతుందని వాగ్దానం చేయబడిన దినం ఇదే." (తైసీరుర్రహ్మాన్)

103. కాగితాలు చుట్టడం ఎంత సులభమో, అల్లాహ్‌కు ఆకాశాలను చుట్టడం అంతే సులభం. (అహ్సనుల్ బయాన్)

105. అల్లాహ్ (త) మూలగ్రంథం (లౌహెమహ్‌ఫూజ్) లోనూ, దైవగ్రంథాల్లోనూ పుణ్యాత్ములే స్వర్గవారసులు కాగలరని వ్రాయడం జరిగింది.

106. అంటే ఈ గ్రంథంలో అల్లాహ్‌ను ఆరాధించేవారికి ఎన్నో లాభాలు పేర్కొనబడ్డాయి. వీరు దైవప్రవక్త సాంప్రదాయం ప్రకారం ఆరాధిస్తారు. అల్లాహ్‌ను ప్రేమిస్తారు ఆయన పట్ల సంతోషంతో ఉంటారు. ఆయన పట్ల విధేయత కలిగి ఉంటారు.

అబూహురైరహ్ ఉల్లేఖనం ప్రకారం అయిదు పూటల నమాజులు ఆరాధనలో నిమగ్నమై ఉండటానికి చాలు. (అహ్సనుల్ బయాన్)

107. ఇందులో ప్రవక్త (స) గురించి ప్రశంసించబడింది. అంటే మేము మిమ్మల్ని ప్రపంచ ప్రజల కొరకు కారుణ్యంగా, సందేశహరుడుగా పంపాము అంటే మానవులు మరియు జిన్నుల కొరకు. ఉభయలోకాల సాఫల్యం ప్రవక్త (స)ను అనుసరించడంలోనే ఉంది. (తైసీరుర్రహ్మాన్)

108. "మీ ఆరాధ్యుడు కేవలం ఒక్కడే అని, నా మాట వినమని, నన్నే అనుసరించండి" అని వారిని తెలియజేయమని ప్రవక్త (స)ను ఆదేశించబడింది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

110. అల్లాహ్ మాత్రమే అగోచర జ్ఞానం కలిగి ఉన్నాడు. ఆయనే సృష్టితాల రహస్య, బహిరంగ విషయాలు తెలిసినవాడు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

112. అవిశ్వాసులతో యుద్ధంచేసిన తర్వాత ప్రవక్త (స) విన్నవించుకున్న దుఆను ఇక్కడ పేర్కొనడం జరిగింది. అల్లాహ్ (త) ప్రవక్త (స) దుఆను స్వీకరించాడు. ముస్లిముల ద్వారా అవిశ్వాసులను వధించాడు. చాలా మంది మరణించారు. చాలా మంది పట్టుబడ్డారు. వాక్యం చివర ప్రవక్త (స) కరుణించమని, దయచూపమని అల్లాహ్‌ను కోరారు. (తైసీరుర్రహ్మాన్)

# అల్‌హజ్ - 22

అనంత కృపాశీలుడు అపారకరుణామయుడు అయిన అల్లాహ్ పేరుతో

**అనువాదం: 1 - 18**

1. ఓ మానవులారా! మీ ప్రభువు ఆగ్రహం నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. యదార్థంగా ప్రళయం నాటి భూకంపం గొప్ప విషయం. 2. దానిని మీరు చూసినప్పుడు ఎలాంటి స్థితిలో ఉంటుందంటే, పాలుపట్టే ప్రతి స్త్రీ తన శిశువును మరచిపోతుంది. ప్రతి గర్భిణీ యొక్క గర్భం తొలగిపోతుంది, ప్రజలను నీవు మత్తులో ఉన్నట్లు చూస్తావు. కాని వారు మత్తుపానీయం సేవించి ఉండరు. అయితే అల్లాహ్ శిక్ష మహా తీవ్రంగా ఉంటుంది. 3. కొందరు జ్ఞానం లేకపోయినా అల్లాహ్‌ను గురించి వాదిస్తారు. ధిక్కరించిన ప్రతి షైతాన్‌ను అనుసరిస్తారు. 4. వాస్తవం ఏమిటంటే వాడి జాతకం ఇలా వ్రాయబడి ఉంది. వాడిని స్నేహితుడుగా చేసుకునే మనిషిని వాడు మార్గం తప్పించి మరీ వదలిపెడతాడు. ఇంకా వాడిని నరకం వైపు మార్గం చూపుతాడు. 5. ఓ మానవులారా! ఒకవేళ మీకు మరణానంతర జీవితం పట్ల ఏదైనా అనుమానం ఉంటే, మీరు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి. మేము మిమ్మల్ని మట్టితో సృష్టించాము, తరువాత వీర్య బిందువుతో, ఆ తరువాత నెత్తురు గడ్డతో, ఆపై మాంసపు కండతో; అది రూపం కలదిగానూ, రూపం లేనిదిగానూ ఉంటుంది. మీకు వాస్తవం విశదపర్చాలని తెలుపుతున్నాము. మేము కోరిన దానిని ఒక నిర్ణీత కాలం వరకు మాతృగర్భంలో భద్రపరచుతాము. తరువాత మిమ్మల్ని ఒక శిశువు రూపంలో బయటికి తీస్తాము. మీరు యుక్తవయస్సుకు చేరటానికి. మీలోని కొందరు ముందుగానే పిలుచుకోబడతారు, మరి

آیاتها (۲۲) سُوۡرَةُ الۡحَجِّ مَدَنِيَّةٌ (۱۰۳) رکوعاتها

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

يٰۤاَيُّهَا النَّاسُ اتَّقُوۡا رَبَّكُمۡ‌ۚ اِنَّ زَلۡزَلَةَ السَّاعَةِ
شَىۡءٌ عَظِيۡمٌ ۝ يَوۡمَ تَرَوۡنَهَا تَذۡهَلُ كُلُّ مُرۡضِعَةٍ
عَمَّاۤ اَرۡضَعَتۡ وَتَضَعُ كُلُّ ذَاتِ حَمۡلٍ حَمۡلَهَا
وَتَرَى النَّاسَ سُكٰرٰى وَمَا هُمۡ بِسُكٰرٰى وَلٰـكِنَّ
عَذَابَ اللّٰهِ شَدِيۡدٌ ۝ وَمِنَ النَّاسِ مَنۡ يُّجَادِلُ
فِى اللّٰهِ بِغَيۡرِ عِلۡمٍ وَّيَتَّبِعُ كُلَّ شَيۡطٰنٍ مَّرِيۡدٍ ۝
كُتِبَ عَلَيۡهِ اَنَّهٗ مَنۡ تَوَلَّاهُ فَاَنَّهٗ يُضِلُّهٗ وَ
يَهۡدِيۡهِ اِلٰى عَذَابِ السَّعِيۡرِ ۝ يٰۤاَيُّهَا النَّاسُ
اِنۡ كُنۡتُمۡ فِىۡ رَيۡبٍ مِّنَ الۡبَعۡثِ فَاِنَّا خَلَقۡنٰكُمۡ
مِّنۡ تُرَابٍ ثُمَّ مِنۡ نُّطۡفَةٍ ثُمَّ مِنۡ عَلَقَةٍ ثُمَّ مِنۡ
مُّضۡغَةٍ مُّخَلَّقَةٍ وَّغَيۡرِ مُخَلَّقَةٍ لِّنُبَيِّنَ لَـكُمۡ‌ؕ
وَنُقِرُّ فِى الۡاَرۡحَامِ مَا نَشَآءُ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى
ثُمَّ نُخۡرِجُكُمۡ طِفۡلًا ثُمَّ لِتَبۡلُغُوۡۤا اَشُدَّكُمۡ‌ۚ
وَمِنۡكُمۡ مَّنۡ يُّتَوَفّٰى وَمِنۡكُمۡ مَّنۡ يُّرَدُّ اِلٰٓى
اَرۡذَلِ الۡعُمُرِ لِكَيۡلَا يَعۡلَمَ مِنۡۢ بَعۡدِ عِلۡمٍ شَيۡـــًٔا‌ ؕ
وَتَرَى الۡاَرۡضَ هَامِدَةً فَاِذَاۤ اَنۡزَلۡنَا عَلَيۡهَا
الۡمَآءَ اهۡتَزَّتۡ وَرَبَتۡ وَاَنۡۢبَتَتۡ مِنۡ كُلِّ زَوۡجٍۢ
بَهِيۡجٍ ۝ ذٰلِكَ بِاَنَّ اللّٰهَ هُوَ الۡحَقُّ وَاَنَّهٗ يُحۡىِ

منزل ۴

కొందరు అతి నికృష్టమైన వయస్సు వైపునకు మరలింపబడతారు. అంతా తెలిసిన తరువాత కూడా ఏమీ తెలియకుండా ఉండటానికి. ఎండిపోయిన నేలను మీరు చూస్తున్నారు. మేము దానిపై వర్షం కురిపించగానే, ఆకస్మాత్తుగా అది పులకరిస్తుంది మరియు ఉబుకుతుంది. అంతేకాక అది అనేక రకాల మనోహరమైన మొక్కలను మొలకెత్తిస్తుంది. 6. దీనికంతటికీ అల్లాహ్‌యే సత్యం కావటం, ఆయన మృతులను బ్రతికించటం మరియు ప్రతిదానిపై అధికారం కలిగి ఉండటమే కారణం. 7. ప్రళయం తప్పకుండా సంభవిస్తుంది. ఇందులో ఎలాంటి అనుమానానికీ తావులేదు. సమాధులలో ఉన్న వారందరినీ అల్లాహ్ (త) తప్పకుండా లేపుతాడు. 8. మానవులలో కొందరు ఎటువంటి జ్ఞానమూ లేకపోయినా, ఏ మార్గదర్శకత్వమూ లేకపోయినా, వెలుగును ప్రసాదించే ఏ గ్రంథమూ లేకపోయినా, అల్లాహ్‌ను గురించి కలహించుకుంటూ ఉంటారు. 9. ఫలితంగా వారు ప్రజలను అల్లాహ్ మార్గం నుండి తప్పించాలని చూస్తారు. ఇలాంటి వ్యక్తులు ప్రపంచంలో అవమానం పాలవుతారు. తీర్పు దినంనాడు మేము వారికి అగ్నిశిక్షను రుచి చూపిస్తాము. 10. ఇది నీ చేతులు ముందుగా పంపిందే. వాస్తవం ఏమిటంటే అల్లాహ్ తన దాసుల పట్ల అన్యాయం చేసేవాడుకాడు. 11. ప్రజలలో కొందరు అంచులపై నిలబడి అల్లాహ్‌ను ఆరాధించేవారున్నారు. ఒకవేళ లాభం కలిగితే తృప్తి చెందుతాడు, కాని ఏదైనా ఆపద సంభవిస్తే విముఖుత చూపుతాడు. ఇటువంటి వారికి ఇహమూ దక్కదు, పరమూ దక్కదు. అసలైన నష్టం అంటే ఇదే. 12. అల్లాహ్‌ను వదలి అతను తనకు నష్టంగానీ, లాభంగానీ కలిగించలేని వారిని వేడుకుంటున్నాడు. ఇదే నీచ నికృష్టమైన మార్గభ్రష్టత్వం. 13. ఎవరి నష్టమైతే వారు చేసే లాభం కంటే అత్యంత సమీపంలో ఉందో, వారిని అతడు వేడుకుంటున్నాడు. ఎంత నికృష్టుడు అతని సంరక్షకుడు, ఎంత నికృష్టుడు అతని సహచరుడు. 14. నిస్సందేహంగా విశ్వసించి, సత్కార్యాలు చేసేవారిని అల్లాహ్ క్రింద శెలయేర్లు ప్రవహించే ఉద్యానవనాల్లోకి ప్రవేశింపజేస్తాడు. అల్లాహ్ తాను కోరిందే చేస్తాడు. 15. ప్రపంచంలోనూ, పరలోకంలోనూ, అల్లాహ్ తనకు ఏ సహాయమూ చేయడని అను



الْمَوْتٰى وَاَنَّهٗ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٦﴾ وَّاَنَّ السَّاعَةَ
اٰتِيَةٌ لَّا رَيْبَ فِيْهَا ۙ وَاَنَّ اللّٰهَ يَبْعَثُ مَنْ فِي
الْقُبُوْرِ ﴿٧﴾ وَمِنَ النَّاسِ مَنْ يُّجَادِلُ فِي اللّٰهِ
بِغَيْرِ عِلْمٍ وَّلَا هُدًى وَّلَا كِتٰبٍ مُّنِيْرٍ ﴿٨﴾ ثَانِيَ
عِطْفِهٖ لِيُضِلَّ عَنْ سَبِيْلِ اللّٰهِ ۭ لَهٗ فِي الدُّنْيَا
خِزْيٌ وَّنُذِيْقُهٗ يَوْمَ الْقِيٰمَةِ عَذَابَ الْحَرِيْقِ ﴿٩﴾
ذٰلِكَ بِمَا قَدَّمَتْ يَدٰكَ وَاَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ
لِّلْعَبِيْدِ ﴿١٠﴾ وَمِنَ النَّاسِ مَنْ يَّعْبُدُ اللّٰهَ عَلٰى
حَرْفٍ ۚ فَاِنْ اَصَابَهٗ خَيْرُ ۨ اطْمَاَنَّ بِهٖ ۚ وَاِنْ
اَصَابَتْهُ فِتْنَةُ ۨ انْقَلَبَ عَلٰى وَجْهِهٖ ڗ خَسِرَ الدُّنْيَا
وَالْاٰخِرَةَ ۭ ذٰلِكَ هُوَ الْخُسْرَانُ الْمُبِيْنُ ﴿١١﴾ يَدْعُوْا
مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَضُرُّهٗ وَمَا لَا يَنْفَعُهٗ ۭ ذٰلِكَ
هُوَ الضَّلٰلُ الْبَعِيْدُ ﴿١٢﴾ يَدْعُوْا لَمَنْ ضَرُّهٗٓ اَقْرَبُ
مِنْ نَّفْعِهٖ ۭ لَبِئْسَ الْمَوْلٰى وَلَبِئْسَ الْعَشِيْرُ ﴿١٣﴾ اِنَّ
اللّٰهَ يُدْخِلُ الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۭ اِنَّ اللّٰهَ يَفْعَلُ مَا
يُرِيْدُ ﴿١٤﴾ مَنْ كَانَ يَظُنُّ اَنْ لَّنْ يَّنْصُرَهُ اللّٰهُ فِي
الدُّنْيَا وَالْاٰخِرَةِ فَلْيَمْدُدْ بِسَبَبٍ اِلَى السَّمَاۗءِ
ثُمَّ لْيَقْطَعْ فَلْيَنْظُرْ هَلْ يُذْهِبَنَّ كَيْدُهٗ مَا يَغِيْظُ ﴿١٥﴾
وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ اٰيٰتٍۢ بَيِّنٰتٍ ۙ وَّاَنَّ اللّٰهَ يَهْدِيْ
مَنْ يُّرِيْدُ ﴿١٦﴾ اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا وَالَّذِيْنَ هَادُوْا
وَالصّٰبِـِٕيْنَ وَالنَّصٰرٰى وَالْمَجُوْسَ وَالَّذِيْنَ اَشْرَكُوْٓا ڰ
اِنَّ اللّٰهَ يَفْصِلُ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ ۭ اِنَّ اللّٰهَ عَلٰى
كُلِّ شَيْءٍ شَهِيْدٌ ﴿١٧﴾ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ يَسْجُدُ لَهٗ
مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ وَالشَّمْسُ وَ
الْقَمَرُ وَالنُّجُوْمُ وَالْجِبَالُ وَالشَّجَرُ وَالدَّوَاۗبُّ

وَكَثِيرٌ مِّنَ النَّاسِ ۖ وَكَثِيرٌ حَقَّ عَلَيْهِ الْعَذَابُ ۗ وَ
مَن يُهِنِ اللَّهُ فَمَا لَهُ مِن مُّكْرِمٍ ۚ إِنَّ اللَّهَ يَفْعَلُ
مَا يَشَاءُ ﴿١٨﴾ السجدة

మానించేవారు, ఒక తాడు ద్వారా ఆకాశాన్ని చేరి దానికి కన్నం వేయాలి. తరువాత తనకు అయిష్టమయిన దానిని తన యుక్తి నిరోధించగలుగుతుందేమో ఆ కన్నం ద్వారా అతడు చూసుకోవాలి. 16. ఇటువంటి స్పష్టమైన బోధనలతోనే మేము ఈ ఖుర్‌ఆన్‌ను అవతరింప జేశాము. నిస్సందేహంగా అల్లాహ్ తాను కోరిన వారికి సన్మార్గం చూపుతాడు. 17. నిస్సందేహంగా విశ్వాసులు, యూదులు, సాబియీలు, క్రైస్తవులు, మజూసీలు, సాటి కల్పించినవారు- తీర్పు దినంనాడు అల్లాహ్ (త) వీరందరి మధ్య తీర్పు ఇస్తాడు. ప్రతి విషయమూ అల్లాహ్ ఆధీనంలో ఉన్నది. 18. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న సమస్తమూ,సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, పర్వతాలు, వృక్షాలు, జంతువులు చాలా మంది మానవులు, శిక్షకు అర్హులైన చాలామంది ప్రజలు అల్లాహ్ ముందు వినమ్రులై ఉండటాన్ని నీవు చూడటం లేదా? అల్లాహ్ ఎవరినైతే అవమానంపాలు చేస్తాడో, అతనికి గౌరవం ఇచ్చేవాడెవ్వడూ ఉండడు. అల్లాహ్ తాను కోరిందే చేస్తాడు.

---

**వాక్యాల సంబంధం:** ఈ సూరా మక్కా చివరి కాలంలో అవతరించింది. అప్పుడు ముస్లిములు అవిశ్వాసుల హింసను భరించలేక మక్కా నుండి వలస పోయే ఉద్దేశం కలిగి ఉన్నారు. ఇబ్రాహీమ్ (అ) కేవలం అల్లాహ్ ఆరాధన కొరకే కాబతుల్లాహ్‌ను నిర్మించారని, అందువల్ల ముస్లిములే హక్కుదారులని, ఎందుకంటే ముస్లిములు అల్లాహ్‌నే ఆరాధిస్తారని, అయితే మీరు విగ్రహారాధకులని, కాని మీరు ముస్లిములను కాబతుల్లాహ్‌లో అల్లాహ్‌ను ఆరాధించుకోనీయడం లేదు. వారే దానికి వారసులు. త్వరలో వారు దాన్ని మీ నుండి చేజిక్కించుకుంటారు" అని హెచ్చరించడం జరిగింది.

***1-18. వాక్యాల వ్యాఖ్యానం***

1. ఈ వాక్యంలో అల్లాహ్ (త) మానవులకు "మీరు మీ ప్రభువుకే భయపడండి. సత్కార్యాలు చేస్తూ ఉండండి. దుష్కార్యాలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ప్రళయ భూకంపం చాలా పెద్ద విషయం" అని ఉపదేశించాడు. ఆనాడు అందరినీ విచారించడం జరుగుతుందనీ, అందరూ భయంతో వణుకుతూ ఉంటారని హెచ్చరించబడింది. (తైసీరుర్రహ్మాన్) (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

2. ఆనాడు గర్భవతుల గర్భం తొలగిపోతుందని, పిల్లలు వృద్ధులౌతారని, ప్రజలు మత్తులో మునిగిపోతారని, అయితే వారు మత్తును సేవించి ఉండరని, దైవశిక్ష అంతకఠినంగా ఉంటుందని పేర్కొనబడింది. (అహ్‌సనుల్ బయాన్)

5. ఈ వాక్యం నజ్‌ర్‌బిన్ హారిస్ గురించి అవతరించబడింది. వాడు చాలా జగడాలమారి. తిరిగి లేపబడటాన్ని విశ్వసించేవాడు కాడు. ఇది అల్లాహ్ శక్తియుక్తుల్ని విశ్వసించని ప్రతి మనిషికీ వర్తిస్తుంది. అంటే అతడు షైతాన్‌ను అనుసరిస్తున్నాడు అన్నమాట. (తైసీరుర్రహ్మాన్)

ఒక హదీసులో ప్రవక్త (స) ఒక బంజరు భూమిని అల్లాహ్ ఎలా మొక్కలతో పచ్చదనాన్ని ప్రసాదిస్తాడో అదే విధంగా మళ్ళీ మానవులను ప్రాణంపోసి లేపుతాడు అని ప్రవచించారు. (అహ్‌సనుల్ బయాన్)

7. ప్రళయం రావటంలో ఎంతమాత్రం సందేహం లేదు. మానవులు ఈ భూమిపై, లోపల, ఈ విశ్వంలో ఎక్కడున్నాసరే సజీవులై లేచి నిలబడతారు. ఇవన్నీ అల్లాహ్ శక్తిలోనే ఉన్నాయి. ఉనికిలేని మానవుడ్ని అల్లాహ్ సృష్టించాడు. అదే విధంగా మళ్ళీ జీవం పోస్తాడు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

8. కొందరు ఎటువంటి జ్ఞానం లేకుండా అల్లాహ్ గురించి వాదిస్తూ ఉంటారు. తమ ఇష్టం వచ్చినట్లు కల్పిస్తారు. ఇతరుల్ని మార్గభ్రష్టత్వానికి గురిచేస్తారు. ఇది అబూజహల్ గురించి అవతరించబడింది. అవిశ్వాసానికి

ప్రతీకగా ఉండేవాడు. ప్రజలను సత్యానికి దూరం చేసేవాడు. ఇది ఇలాంటి వారందరికీ వర్తిస్తుంది. వీరు ఎటువంటి ఆధారం లేకుండా ప్రజలను మార్గభ్రష్టత్వానికి గురిచేస్తూ ఉంటారు. (తైసీరుర్రహ్మాన్)

ఇటువంటి దుర్మార్గుల పర్యవసానాన్ని గురించి పేర్కొనబడింది. అంటే వారిని ఈలోకంలో అవమానం పాలుచేస్తాడు. పరలోకంలో నరకాగ్నిలో పడవేస్తాడు. అంటే ఇది మీ చేతులు చేసిన పాపాల కారణంగానే మీకు లభించింది. అల్లాహ్ తన దాసులను ఏమాత్రం హింసించడు. (తైసీరుర్రహ్మాన్)

11. అవిశ్వాసుల తర్వాత కపటాచారుల గురించి ప్రస్తావించబడుతోంది. కేవలం ప్రాపంచిక లాభాల కోసం తమను ముస్లిములుగా ప్రకటించేవారు. ఎటువంటి నష్టాలుకాని, కష్టాలు కాని రాని పక్షంలో ఇస్లాంని అనుసరించేవారు. ఆపదలు సంభవిస్తే వారి గుట్టురట్టయి ఇస్లాం నుండి వైదొలగిపోయేవారు. ఈ విధంగా తమ ఉభయలోకాల్ని పోగొట్టుకునేవారు. లాభం ఉంటే ఇటు, లేకపోతే అటు అని అర్థం. (తైసీరుర్రహ్మాన్)

15. ఈ వాక్యంలో యూదుల, విగ్రహారాధకుల కపటకారుల గురించి ప్రస్తావించబడింది. వీరు ముస్లిముల విజయాల పట్ల అసూయకు గురవుతారు. వారి హృదయాలు కోపాగ్నితో నిండిపోతాయి. అల్లాహ్ (త) ముస్లిములకు, ప్రవక్తకు సహాయం చేయడని వారు భావించేవారు. అందువల్లే వీరు విశ్వసించేవారుకారు. అయితే అల్లాహ్ తన ప్రవక్తకూ ముస్లిములకూ సహాయం చేశాడు. వారు తమ కోపాగ్నిని దూరం చేయడానికి ఇంటిపై కప్పుకు తాడుకట్టి దాన్ని తన మెడలోనే వేసుకొని పూర్తిబలంతో లాగాలి. చివరికి ఆ తాడు తెగిపోవాలి. మెడ తెగి మరణం సంభవించాలి. దాన్ని ఇతరులు చూడాలి. అంటే వారు తమ కోపాగ్నిలో కాలుతున్నారు. ఈ విధంగా అల్లాహ్ తన ప్రవక్తకూ, ముస్లిములకూ సహాయం చేస్తూ ఉంటాడు. (మోమిన్-51) ని చూడండి. (అహ్‌సనుల్ బయాన్)

16. ఇందులో ఖుర్‌ఆన్‌ను ప్రశంసించడం జరిగింది. ఇందులో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని తెలుపబడింది. ఈ వాక్యాల్లో ఎన్నో అద్భుత సూచనలు, పరమార్థాలు ఉన్నాయని తెలుపబడింది. (తైసీరుర్రహ్మాన్)

17. సాయిబీన్ అంటే నక్షత్ర ఆరాధకులు, మజూస్ అంటే అగ్ని ఆరాధకులు. కొందరు సూర్యచంద్రులను ఆరాధించేవారని పేర్కొన్నారు. వీరు యూదులను, క్రైస్తవులను కొంత వరకు అనుసరించేవారు. అవిశ్వాసులు అంటే అరబ్ అవిశ్వాసులు వీరు విగ్రహాలను పూజించేవారు. (తైసీరుర్రహ్మాన్)

18. ఇందులో అల్లాహ్ గొప్పతనాన్ని, ఔన్నత్యాన్ని, ఏకత్వాన్ని దైవత్వాన్ని గురించి పేర్కొనడం జరిగింది. విశ్వంలో ఉన్న దైవదూతలు, జిన్నాతులు, అందరూ అల్లాహ్‌కు సాష్టాంగ ప్రమాణం చేస్తూ ఉన్నారు. అంటే సూర్యుడు చంద్రుడు, నక్షత్రాలు, కొండలు, వృక్షాలు, మానవులు ఇంకా అనేక జీవరాసులు, నిర్జీవులు అన్నీ ఆయనకు విధేయులై ఉన్నారు. ఎవరూ ఆయన ఆదేశాన్ని ధిక్కరించరు. అయితే కొందరు అవిధేయతకు పాల్పడుతున్నారు. (తైసీరుర్రహ్మాన్)

**అనువాదం: 19 - 38**

19. అవి రెండు వర్గాలు, వాటి మధ్య తమ ప్రభువును గురించి వివాదం తలెత్తింది. వారిలో అవిశ్వాసులైన వారి కొరకు అగ్ని వస్త్రాలు కత్తిరించబడి ఉన్నాయి. వారి శిరస్సులపై మరిగే నీరుపోయబడుతుంది. 20. దానివల్ల వారి చర్మాలే కాదు, కడుపు లోపలి భాగాలు సైతం కరిగిపోతాయి. 21. వారిని దండించటానికి ఇనుప గదలు ఉంటాయి. 22. ఎప్పుడైనా వారు కంగారుపడి నరకం నుండి బయటపడే ప్రయత్నం చేస్తే, వారు మళ్ళీ అందులోకే నెట్టబడతారు, "ఇప్పుడు

هٰذٰنِ خَصْمٰنِ اخْتَصَمُوْا فِیْ رَبِّهِمْ ز
فَالَّذِیْنَ كَفَرُوْا قُطِّعَتْ لَهُمْ ثِیَابٌ مِّنْ نَّارٍ ط
یُصَبُّ مِنْ فَوْقِ رُءُوْسِهِمُ الْحَمِیْمُ ﴿١٩﴾ یُصْهَرُ
بِهٖ مَا فِیْ بُطُوْنِهِمْ وَالْجُلُوْدُ ط ﴿٢٠﴾ وَلَهُمْ مَّقَامِعُ
مِنْ حَدِیْدٍ ﴿٢١﴾ كُلَّمَاۤ اَرَادُوْۤا اَنْ یَّخْرُجُوْا مِنْهَا مِنْ
غَمٍّ اُعِیْدُوْا فِیْهَا ق وَذُوْقُوْا عَذَابَ الْحَرِیْقِ ﴿٢٢﴾ ع
اِنَّ اللّٰهَ یُدْخِلُ الَّذِیْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ
جَنّٰتٍ تَجْرِیْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ یُحَلَّوْنَ فِیْهَا

చవిచూడండి దహన శిక్షను" అని అనబడుతుంది. 23. నిస్సందేహంగా అల్లాహ్ (త) విశ్వసించి, సత్కార్యాలు చేసినవారిని, క్రింద సెలయేళ్ళు ప్రవహించే ఉద్యాన వనాలలో ప్రవేశింపజేస్తాడు: అక్కడ వారు స్వర్ణ కంకణాలతో, ముత్యాలతో అలంకరించబడతారు. వారు పట్టు వస్త్రాలు ధరిస్తారు. 24. ఎందుకంటే పరిశుద్ధ వచనాన్ని స్వీకరించే మార్గం వారికి ప్రసాదించబడింది. స్తుతించబడే గుణవిశేషాలు గల దేవుని మార్గం వారికి చూపబడింది. 25. ఎవరు తిరస్కరించారో, ఇంకా అల్లాహ్ మార్గం వైపునకు రాకుండా అడ్డగిస్తున్నారో మేము సర్వమానవుల కొరకు నిర్మించిన పరిశుద్ధ మస్‌జిద్‌లో స్థానిక ప్రజల యొక్క మరియు బయట నుండి వచ్చే వారి యొక్క హక్కులు సమానంగా ఉన్నాయి. దాని సందర్శనానికి అవరోధంగా ఉన్నవారిని, దానిలో నిజాయితీకి వ్యతిరేకంగా, అన్యాయంగా ప్రవర్తించేవారికి మేము వ్యధాభరితమైన శిక్షను రుచి చూపిస్తాము. 26. మేము ఇబ్రాహీమ్‌కు ఈ గృహం కొరకు స్థలాన్ని సూచించినప్పటి సందర్భాన్ని జ్ఞాపకం తెచ్చుకో. నాకు దేనినీ భాగస్వామిగా చేయకు, ప్రదక్షణ చేసేవారి కొరకూ, ఖియామ్, రుకూ, సజ్దాలు చేసే వారి కొరకు నా గృహాన్ని పరిశుభ్రంగా ఉంచు. 27. మానవులందరినీ హజ్ కొరకు పిలుపు ఇవ్వు. వారు నీ వద్దకు దూర ప్రాంతాల నుండి నడిచి, వాహనాలపైనా ఎక్కిరావాలని. 28. మరియు వారు తమ కొరకు ఇక్కడ ఉంచబడిన ప్రయోజనాలను దర్శించాలని; అల్లాహ్ వారికి ప్రసాదించిన పశువుల మీద కొన్ని నిర్ణీత దినాలలో ఆయన పేరును స్మరించాలి, స్వయంగా వారూ తినాలి, పేదరికానికి గురియైన అగత్యపరులకూ పెట్టాలి. 29. తరువాత వారు తమ మాలిన్యాన్ని దూరం చేసుకోవాలి, ఇంకా తమ మొక్కుబడులను చెల్లించుకోవాలి. మరియు ఆ ప్రాచీన గృహానికి ప్రదక్షణం చేయాలి. 30. ఇదే కాబా నిర్మాణ లక్ష్యం. ఎవరైనా అల్లాహ్ విధించిన పవిత్ర నియమాలను గౌరవిస్తే, అది అతని ప్రభువు దృష్టిలో స్వయంగా అతడికి శ్రేష్టమైనది. మీ కొరకు పశువులు ధర్మసమ్మతము చేయబడ్డాయి. ఇది వరకే మీకు తెలుపబడినవి తప్ప. కనుక విగ్రహాల మాలిన్యానికి దూరంగా ఉండండి, అసత్యాలు

مِنْ اَسَاوِرَ مِنْ ذَهَبٍ وَّ لُؤْلُؤًا ۭ وَلِبَاسُهُمْ فِيْهَا
حَرِيْرٌ ﴿٢٣﴾ وَهُدُوْٓا اِلَى الطَّيِّبِ مِنَ الْقَوْلِ ښ وَهُدُوْٓا
اِلٰى صِرَاطِ الْحَمِيْدِ ﴿٢٤﴾ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا
وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ وَالْمَسْجِدِ الْحَرَامِ
الَّذِيْ جَعَلْنٰهُ لِلنَّاسِ سَوَاۗءَۨ الْعَاكِفُ فِيْهِ وَ
الْبَادِ ۭ وَمَنْ يُّرِدْ فِيْهِ بِاِلْحَادٍۢ بِظُلْمٍ نُّذِقْهُ
مِنْ عَذَابٍ اَلِيْمٍ ﴿٢٥﴾ وَاِذْ بَوَّاْنَا لِاِبْرٰهِيْمَ مَكَانَ
الْبَيْتِ اَنْ لَّا تُشْرِكْ بِيْ شَيْـًٔا وَّطَهِّرْ بَيْتِيَ
لِلطَّاۗىِٕفِيْنَ وَالْقَاۗىِٕمِيْنَ وَالرُّكَّعِ السُّجُوْدِ ﴿٢٦﴾
وَاَذِّنْ فِي النَّاسِ بِالْحَجِّ يَاْتُوْكَ رِجَالًا وَّعَلٰي
كُلِّ ضَامِرٍ يَّاْتِيْنَ مِنْ كُلِّ فَجٍّ عَمِيْقٍ ﴿٢٧﴾
لِّيَشْهَدُوْا مَنَافِعَ لَهُمْ وَيَذْكُرُوا اسْمَ اللّٰهِ فِيْٓ
اَيَّامٍ مَّعْلُوْمٰتٍ عَلٰي مَا رَزَقَهُمْ مِّنْۢ بَهِيْمَةِ
الْاَنْعَامِ ۚ فَكُلُوْا مِنْهَا وَاَطْعِمُوا الْبَاۗىِٕسَ الْفَقِيْرَ ﴿٢٨﴾
ثُمَّ لْيَقْضُوْا تَفَثَهُمْ وَلْيُوْفُوْا نُذُوْرَهُمْ وَلْيَطَّوَّفُوْا
بِالْبَيْتِ الْعَتِيْقِ ﴿٢٩﴾ ذٰلِكَ ۤ وَمَنْ يُّعَظِّمْ حُرُمٰتِ
اللّٰهِ فَهُوَ خَيْرٌ لَّهٗ عِنْدَ رَبِّهٖ ۭ وَاُحِلَّتْ لَكُمُ
الْاَنْعَامُ اِلَّا مَا يُتْلٰى عَلَيْكُمْ فَاجْتَنِبُوا الرِّجْسَ
مِنَ الْاَوْثَانِ وَاجْتَنِبُوْا قَوْلَ الزُّوْرِ ﴿٣٠﴾ حُنَفَاۗءَ
لِلّٰهِ غَيْرَ مُشْرِكِيْنَ بِهٖ ۭ وَمَنْ يُّشْرِكْ بِاللّٰهِ
فَكَاَنَّمَا خَرَّ مِنَ السَّمَاۗءِ فَتَخْطَفُهُ الطَّيْرُ اَوْ
تَهْوِيْ بِهِ الرِّيْحُ فِيْ مَكَانٍ سَحِيْقٍ ﴿٣١﴾ ذٰلِكَ ۤ
وَمَنْ يُّعَظِّمْ شَعَاۗىِٕرَ اللّٰهِ فَاِنَّهَا مِنْ تَقْوَي الْقُلُوْبِ ﴿٣٢﴾
لَكُمْ فِيْهَا مَنَافِعُ اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ثُمَّ مَحِلُّهَآ

إِلَى الْبَيْتِ الْعَتِيقِ ٣٣ وَلِكُلِّ أُمَّةٍ جَعَلْنَا مَنسَكًا
لِّيَذْكُرُوا اسْمَ اللَّهِ عَلَىٰ مَا رَزَقَهُم مِّن بَهِيمَةِ
الْأَنْعَامِ فَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ فَلَهُ أَسْلِمُوا
وَبَشِّرِ الْمُخْبِتِينَ ٣٤ الَّذِينَ إِذَا ذُكِرَ اللَّهُ
وَجِلَتْ قُلُوبُهُمْ وَالصَّابِرِينَ عَلَىٰ مَا أَصَابَهُمْ
وَالْمُقِيمِي الصَّلَاةِ وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ٣٥
وَالْبُدْنَ جَعَلْنَاهَا لَكُم مِّن شَعَائِرِ اللَّهِ لَكُمْ
فِيهَا خَيْرٌ فَاذْكُرُوا اسْمَ اللَّهِ عَلَيْهَا صَوَافَّ
فَإِذَا وَجَبَتْ جُنُوبُهَا فَكُلُوا مِنْهَا وَأَطْعِمُوا
الْقَانِعَ وَالْمُعْتَرَّ كَذَٰلِكَ سَخَّرْنَاهَا لَكُمْ
لَعَلَّكُمْ تَشْكُرُونَ ٣٦ لَن يَنَالَ اللَّهَ لُحُومُهَا
وَلَا دِمَاؤُهَا وَلَٰكِن يَنَالُهُ التَّقْوَىٰ مِنكُمْ
كَذَٰلِكَ سَخَّرَهَا لَكُمْ لِتُكَبِّرُوا اللَّهَ عَلَىٰ مَا
هَدَاكُمْ وَبَشِّرِ الْمُحْسِنِينَ ٣٧ إِنَّ اللَّهَ يُدَافِعُ
عَنِ الَّذِينَ آمَنُوا إِنَّ اللَّهَ لَا يُحِبُّ كُلَّ خَوَّانٍ
كَفُورٍ ٣٨

పలుకకండి. 31. ఏకాగ్రతతో అల్లాహ్‌కు దాసులు అవండి, దైవత్వంలో ఆయనకు ఎవరినీ భాగస్వాములుగా చేయకండి. ఇతరులను అల్లాహ్‌కు భాగస్వాములుగా చేసేవాడు. ఆకాశం నుండి క్రిందపడిపోయినట్లే. అతనిని, ఇక పక్షులైనా తన్నుకుపోతాయి. లేదా గాలి అతనిని ముక్కలు అయ్యే ప్రదేశానికైనా విసరివేస్తుంది. 32. ఇదే అసలు విషయం. ఎవరైనా అల్లాహ్ నిర్ణయించిన చిహ్నాలను గౌరవిస్తున్నారంటే అది హృదయాలలోని దైవభీతి వల్లనే. 33. ఒక నిర్ణీత కాలం వరకు వాటి ద్వారా లాభం పొందే హక్కు మీకు ఉన్నది. ఆ తరువాత వాటి గమ్య స్థానం ఆ ప్రాచీన గృహం వద్దనే ఉన్నది. 34. ప్రతి అనుచర సంఘానికి మేము ఒక ఖుర్బానీ పద్ధతిని నిర్ణయించాము. ప్రజలు అల్లాహ్ వారికి ప్రసాదించిన పశువుల మీద ఆయన పేరును స్మరించటానికి. కనుక మీ దేవుడు ఒక్కడే. మీరు ఆయనకే విధేయులు కండి. ఓ ప్రవక్తా! అణుకువను అనుసరించే వారికి శుభవార్తను అందజేయి. 35. వారు ఎలా ఉంటారంటే అల్లాహ్ ప్రస్తావన విన్నప్పుడు వారి మనసులు అదురుతాయి. వారికి ఏ ఆపదవచ్చినా, దానికి వారు ఓర్పు వహిస్తారు. నమాజ్‌ను స్థాపిస్తారు. మేము వారికి ఇచ్చిన ఉపాధి నుండి ఖర్చు చేస్తారు. 36. ఒంటెలను మేము మీ కొరకు అల్లాహ్ చిహ్నాలలో చేర్చాము. మీకు వాటిలో మేలు ఉన్నది అందువల్ల వాటిని నిలబెట్టి వాటిపై అల్లాహ్ పేరును స్మరించండి. వాటి వీపులు నేలపై ఆనినపుడు వాటిలో నుండి మీరూ తినండి. కోరని వారికీ, కోరినవారికీ తినిపించండి. ఈ విధంగా మేము ఈ జంతువులను మీ ఆధీనంలో ఉంచాము, మీరు కృతజ్ఞులై ఉండేందుకు. 37. వాటి మాంసమూ, వాటి రక్తమూ అల్లాహ్‌కు చేరదు. కానీ మీ భయభక్తులు ఆయనకు చేరుతాయి. ఆయన వాటిని మీకు ఈ విధంగా వశపరిచాడు. ఆయన ప్రసాదించిన మార్గదర్శకత్వానికి మీరు ఆయన గొప్పతనాన్ని చాటేందుకు. ఓ ప్రవక్తా! సత్కార్యాలు చేసే వారికి శుభవార్త అందించు. 38. నిశ్చయంగా అల్లాహ్ విశ్వసించిన వారిని రక్షిస్తాడు. నిశ్చయముగా అల్లాహ్ నమ్మకద్రోహి అయిన కృతఘ్నుడ్ని ప్రేమించడు.

---

**అవతరణా సందర్భం:** అబూజర్ (ర) ప్రమాణం చేసి ఇలా అన్నారు: "ఈ వాక్యాలు బద్ర్ యుద్ధంలో హమ్జా (ర)కు వ్యతిరేకంగా ఇద్దరు అవిశ్వాసులు ఉత్‌బా మరియు అతని ఇద్దరు సహచరుల గురించి అవతరించబడ్డాయి." అయితే ఖైస్ మాత్రం ఈ వాక్యం బద్ర్ యుద్ధంలో అలీ మరియు అబూ ఉబేదహ్‌కు వ్యతిరేకంగా ఉత్‌బ, షీబ, వలీద్‌ల గురించి అవతరించబడ్డాయని పేర్కొన్నారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

### *19-38. వాక్యాల వ్యాఖ్యానం*

19. అంటే మరిగే నీటిని వారి తలలపై నుండి పోయటం జరుగుతుంది. ఆ కాగే నీరు వారి తలలను రంధ్రాలు చేస్తూ వారి కడుపులలోనికి ప్రవేశిస్తుంది. కడుపులో ఉన్నవన్నీ మలద్వారం ద్వారా కాళ్ళపై పడతాయి.

మళ్ళీ ఆ వ్యక్తి మొదటి స్థితికి చేరుకుంటాడు. ఒక్క బకెట్ నీళ్ళు భూమిపై వేస్తే ఈ భూమంతా కుళ్ళిపోతుంది. అవిశ్వాసానికి తగిన ఫలితంగా అవమానకరమైన వ్యధాభరితమైన పరలోక శాశ్వత శిక్ష లభిస్తుంది. వీటి నుండి వారిని తప్పించేవాడెవడూ ఉండడు. (అహ్‌సనుల్ బయాన్)

21. ఆ లోహపు గదలను మానవులు, జిన్నులు కలిసి కూడా ఎత్తలేరని ప్రవక్త (స) తెలిపారు. వీటితో దెబ్బలు తగలగానే భయంకరమైన కేకలు వేస్తారు. అయ్యో! మా దౌర్భాగ్యం అని చింతిస్తూ విచారిస్తూ ఉంటారు.

23. ఇహలోకంలో విశ్వసించి సత్కార్యాలు చేసినవారిని అల్లాహ్ (త) క్రింద సెలయేర్లు ప్రవహించే ఉద్యానవనాల్లో ప్రవేశింపజేస్తాడు. స్వర్గంలో వారు బంగారు, ముత్యాల అభరణాలు ధరిస్తారు. పట్టువస్త్రాలు ధరిస్తారు. పరస్పరం పరిశుద్ధ వచనాలతో పలకరిస్తారు, సలామ్ చేస్తారు. స్వర్గసుఖాలను పొందుతూ అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఉంటారు. (తైసీరుర్రహ్మాన్)

ఒక సహీ హదీసులో పట్టువస్త్రాలు ధరించరాదని ఇక్కడ ధరించినవాడికి పరలోకంలో పట్టువస్త్రాలు ధరించే భాగ్యం కలుగదని హెచ్చరించబడింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

24. ఒక సహీ హదీసులో స్వర్గవాసులు ఉచ్ఛ్వాస నిచ్ఛ్వాసాలలా దైవస్తోత్రంలో నిమగ్నమయి ఉంటారు అని పేర్కొనబడింది.

25. ఈ వాక్యం మక్కా అవిశ్వాసుల గురించి అవతరించింది. వీరు ప్రవక్త (స)ను, అనుచరులను మక్కాలో ప్రవేశించకుండా చేశారు. ఇటువంటి వారికి వ్యధాభరితమైన శిక్ష ఉందని తెలుపబడింది. (తైసీరుర్రహ్మాన్)

అల్లాహ్ గృహాన్ని దర్శించకుండా వారిని అడ్డగించటం షిర్క్ కన్నా, యుద్ధం కన్నా మహాపాపమని, ఇటువంటి వారికి ఘోరమైన శిక్షపడుతుందని హెచ్చరించబడింది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

26. ఈ వాక్యంలో పవిత్ర గృహంలో నీచకార్యానికి పాల్పడుతున్న అవిశ్వాసులను హెచ్చరించడం జరిగింది. దీని గురించి అల్లాహ్ (త) ఇబ్రాహీమ్ (అ)ను సూచించాడు. ఇదే మొట్టమొదటి ఇబ్రాహీమ్‌చే నిర్మించబడిన దైవగృహం. ఈ పవిత్ర గృహం తప్ప ఇతర ఏ గృహ ప్రదక్షణ చేసినా అది అల్లాహ్‌కు సాటి కల్పించటం అవుతుంది.

27. అంటే పవిత్ర గృహాన్ని దర్శించటానికి ప్రజలను ఆహ్వానించటం. ఇబ్రాహీమ్ (అ) ఇలా అన్నారు: "ఓ అల్లాహ్! నా పిలుపు ప్రపంచ ప్రజల వరకు ఎలా చేరుతుంది." అప్పుడు అల్లాహ్ పిలుపు ఇవ్వడం నీ బాధ్యత ప్రజల వరకు చేర్చడం మా బాధ్యత అని ఆదేశించాడు. చివరికి ఇబ్రాహీమ్ (అ) కాబా వద్ద ఎత్తుగల ప్రదేశంపై నిలబడి బిగ్గరగా పిలిచారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

28. అంటే ఉభయ లోకాల లాభాలు. ఇబ్నె అబ్బాస్ (ర) ఉల్లేఖనం ప్రకారం పరలోక లాభాలు దైవప్రీతి, ప్రసన్నత మరియు ప్రాపంచిక లాభం అంటే జబహ్ చేయబడిన జంతువులు, వ్యాపారం మొదలైనవి. అంటే ఈ దినాల్లోని సత్కార్యాలు అల్లాహ్‌కు అన్నిటికంటే ప్రియమైనవి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

31. అల్లాహ్ ఆదేశాలను పాటిస్తూ చెడుకు దూరంగా ఉండాలి. ఇంకా అల్లాహ్‌కు సాటి కల్పించరాదు. మార్గభ్రష్టత్వం వల్ల ఏ విధంగానూ లాభం చేకూరదు. ఆకాశంపై నుండి పడినవాడిని పక్షులైనా పొడిచిపొడిచి తినివేయవచ్చు లేదా సుడిగాలైనా దూరంగా తీసుకు వెళ్ళి పడవేయవచ్చు. ఏ విధంగా చూసినా వినాశనం తప్పదు. ప్రవక్త (స) ఇలా ఉపదేశించారు: "అవిశ్వాసి ఆత్మను తీసుకొని దైవదూతలు ఆకాశంపైకి ఎక్కినప్పుడు ఆకాశ ద్వారాలు తెరువబడవు. అక్కడి నుండి ఆ ఆత్మ ఎత్తి విసరవేయబడుతుంది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

32. చిహ్నాలు అంటే ఇస్లామీయ ఆదేశాలు. వీటిని గౌరవించటం దైవభీతికి నిదర్శనం. ఖుర్బానీ కొరకు సూచించ బడిన జంతువులు వాటిని గౌరవించాలి. వాటిని అల్లాహ్ పేరుపై సమర్పించాలి.

34. ప్రారంభం నుండి ఈ ప్రపంచంలోకి వచ్చిన జాతులన్నిటికీ ఖుర్బానీ ఆదేశం ఇవ్వబడింది. దానికోసం ఒక దినం ప్రత్యేకించబడింది. అంటే కేవలం జంతువులనే సమర్పించాలి. జంతువులను వధించేటప్పుడు అల్లాహ్

నామాన్ని స్మరించాలి. ఇదే ఖుర్బానీ ముఖ్య ఉద్దేశం. ప్రతికాలంలో మీ దేవుడు ఒక్కడే. అందువల్ల ఆయన్నే ఆరాధించండి. (తైసీరుర్రహ్మాన్)

35. ఆ తరువాత అల్లాహ్ ప్రియభక్తులకు శుభవార్త తెలియజేయమని ప్రవక్తను ఆదేశించాడు. వీరి గొప్పతనం ఏమిటంటే వీరి ముందు అల్లాహ్ ప్రస్తావన వచ్చినప్పుడు వీరి మనసులు దైవభీతికి గురవుతాయి. ఇంకా వీరికి కష్టనష్టాలు వస్తే భయపడరు. శాపనార్థాలు పెట్టరు. సహనం, సమయస్ఫూర్తిని పాటిస్తారు. అయిదు పూటల నమాజును స్థాపిస్తారు. ఇంకా వారికి ప్రసాదించబడిన ఆహారంలో నుండి తమ భార్యాబిడ్డలకు, పేదలకు, అగత్యపరులకు తినిపిస్తారు. (తైసీరుర్రహ్మాన్)

36. అల్లాహ్ (త) తనను సమర్పించడానికి ఆవు, ఒంటె, గొర్రెలను ఎన్నుకొని విశ్వాసులకు గొప్ప ఉపకారం చేశాడు. వీటిని ముస్లిములు అల్లాహ్ గృహానికి తీసుకొని పోయి అక్కడ అల్లాహ్‌కు సమర్పిస్తారు. దాని ద్వారా పుణ్యం సంపాదిస్తారు. దాన్ని జబహ్ చేసేటప్పుడు "బిస్మిల్లాహ్" ఉచ్చరించాలని ఇంకా దాని మాంసాన్ని మీరూ తినండి, నిరుపేదలకు పెట్టండి అని అల్లాహ్ (త) ఆదేశించాడు. ఈ వాక్యం ద్వారా ఖుర్బానీ మాంసాన్ని మూడు భాగాలుగా చేయాలని ఒక వంతు తన గురించి, మరో వంతు కానుకగా ఇచ్చేందుకు, మరోవంతు పేదలకు దానం చేయటానికి అని సూచించబడింది. విశ్వాసులు జంతువుల మాంసం ద్వారా, పాలద్వారా లాభం పొంది అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటారు. (తైసీరుర్రహ్మాన్)

37. అజ్ఞాన కాలంలో విగ్రహారాధకులు తమ విగ్రహాల పేరుపై జంతువులను జబహ్ చేసి వాటి మాంసాన్ని విగ్రహాలకు పెట్టేవారు. వాటి రక్తాన్ని విగ్రహాలపై చిలకరించేవారు. అందువల్లే అల్లాహ్ (త) ఈ వాక్యంలో మీ మాంసం, రక్తం అల్లాహ్‌కు చేరవని కేవలం మీ భక్తిశ్రద్ధలు అల్లాహ్‌కు చేరుతాయని తెలియజేశాడు. ఎందుకంటే అల్లాహ్ అక్కరలేనివాడు. అంటే మానవులు వాటిని ఆహారంగానూ, పుణ్యసాధనంగానూ ఉపయోగిస్తున్నారు.

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "ఈదుల్ అజ్హా నాడు ఖుర్బానీకంటే గొప్పకార్యం అల్లాహ్ వద్ద మరొకటి లేనేలేదు. ఖుర్బానీ ఇవ్వబడిన జంతువు తీర్పుదినం నాడు హాజరౌతుంది. ఖుర్బానీ జంతువు రక్తం నేలపై పడకముందే దాన్ని అల్లాహ్ స్వీకరిస్తాడు. అందువల్ల సంతోషంగా భక్తిశ్రద్ధలతో ఖుర్బానీ ఇవ్వండి. (ఇబ్నెమాజ)

జాబిర్ బిన్ అబ్దుల్లాహ్(ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ఈదుల్ అజ్హాలో నమాజు పాటించిన తరువాత తన వద్దకు రప్పించబడిన రెండు పోతులను "బిస్మిల్లాహ్" అని పలికి జబహ్ చేశారు. ఇంకా ఇలా అన్నారు: "వాటిలో ఒకటి నా తరపు నుండి, మరొకటి నా సంఘంలో పేదల తరపు నుండి." (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

38. ఈ వాక్యం జిహాద్ విధించక ముందు మదీనాలో అవతరించబడింది. అంటే అల్లాహ్ వారి వెంట ఉన్నాడనీ, వారికి తప్పకుండా సహాయం చేస్తాడని శుభవార్త ఇవ్వబడింది. ఎందుకంటే అవిశ్వాసులు అమానతుల్లో ద్రోహం తలపెడుతున్నారు. వాగ్దాన భంగం చేస్తున్నారు. ఇంకా అల్లాహ్ మరియు ప్రవక్త (స)ను తిరస్కరిస్తున్నారు. అందువల్ల అల్లాహ్ వారికి వ్యతిరేకంగా తప్పకుండా సహాయం చేస్తాడు. అల్లాహ్ తిరస్కారులను ఎంతమాత్రం ప్రేమించడు. (తైసీరుర్రహ్మాన్)

**అనువాదం: 39 - 63**

أُذِنَ لِلَّذِينَ يُقٰتَلُونَ بِأَنَّهُمْ ظُلِمُوا ۚ
وَإِنَّ اللّٰهَ عَلٰى نَصْرِهِمْ لَقَدِيرٌ ﴿٣٩﴾ الَّذِينَ
أُخْرِجُوا مِنْ دِيٰرِهِمْ بِغَيْرِ حَقٍّ إِلَّآ أَنْ يَقُولُوا
رَبُّنَا اللّٰهُ ۗ وَلَوْلَا دَفْعُ اللّٰهِ النَّاسَ بَعْضَهُمْ
بِبَعْضٍ لَّهُدِّمَتْ صَوٰمِعُ وَبِيَعٌ وَصَلَوٰتٌ وَ

39. ఎవరికి వ్యతిరేకంగా యుద్ధం చేయబడుతూ ఉందో, వారికి అనుమతి ఇవ్వబడింది, ఎందుకంటే వారు అన్యాయానికి గురియైన వారు. నిస్సందేహంగా అల్లాహ్ వారికి సహాయం చేయగల సమర్థుడు. 40. తమ ఇళ్ళనుండి అన్యాయంగా తరిమివేయబడిన వారి తప్పు కేవలం, "అల్లాహ్ మా ప్రభువు" అని అనటమే. అల్లాహ్ గనుక ప్రజలను ఒకరిద్వారా మరొకరిని

తొలగిస్తూ ఉండకపోతే, ఆశ్రమాలు, చర్చీలు, ప్రార్థనాలయాలు, మసీదులు అల్లాహ్ పేరు అత్యధి కంగా స్మరించబడే వాటిలో అన్నీ ధ్వంసం చేయబడి ఉండేవే. అల్లాహ్ తనకు సహాయం చేసే వారికి తప్ప కుండా సహాయపడతాడు. అల్లాహ్ మహాశక్తి మంతుడు, మహాబలవంతుడూను. 41. వారికి మేమే గనుక అధికారాన్ని ప్రసాదిస్తే, వారు నమాజ్‌ను స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు. సత్కార్యాల పట్ల ఆదే శిస్తారు. చెడు నుండి నిరోధిస్తారు. సకల వ్యవహారాల అంతిమ నిర్ణయం అల్లాహ్ చేతుల్లోనే ఉంది. 42. ఓ ప్రవక్తా! వారు నిన్ను నిరాకరిస్తున్నారంటే, వారికి పూర్వం నూహ్, ఆద్, సమూద్ జాతులు; 43. ఇంకా ఇబ్రాహీమ్ జాతివారు, లూత్ జాతి వారు; 44. మరియు మద్యన్ వాసులు కూడా నిరాకరించారు. ఇంకా మూసా కూడా తిరస్కరించబడ్డారు. ఈ సత్యతిరస్కారు లందరికీ మొదట్లో నేను వ్యవధినిచ్చాను, తరువాత పట్టుకున్నాను. మరి నా శిక్ష ఎంత భయకంరంగా ఉంది...! 45. పాపాత్ములైన ఎన్నో తరాలను మేము నాశనం చేశాము. ఈనాడు అవి తమ కప్పులపై తలక్రిందులుగా పడివున్నాయి. ఎన్నో బావులు నిరుపయోగంగా పడివున్నాయి. ఎన్నో ఎత్తయిన భవనాలు శిథిలాలుగా మారిపోయాయి. 46. వారి భూమిపై సంచరించలేదా వారి హృదయాలు గ్రహించడానికి, వారి చెవులు వినటానికి? వాస్తవం ఏమిటంటే, కళ్ళు గుడ్డివి అవవు, కాని వక్షముల లోపల ఉన్న హృదయాలు మాత్రం గుడ్డివి అయిపోతాయి. 47. వారు శిక్ష కొరకై తొందర పెడుతున్నారు. అల్లాహ్ తన వాగ్దానానికి వ్యతిరేకంగా ఎంతమాత్రం వ్యవహరించడు. కాని నీ ప్రభువు వద్ద ఒకరోజు అంటే మీ లెక్కలో వెయ్యి సంవత్సరాలకు సమానమవుతుంది. 48. దుర్మార్గపు జనపదాలు ఎన్నో ఉండేవి. నేను మొదట వాటికి వ్యవధి ఇచ్చాను. తరువాత పట్టుకున్నాను. అందరూ తిరిగి నా వైపునకే రావలసి ఉంది. 49. ఓ ప్రవక్తా! ఇలా అను, "మానవులారా! నేను మీకు కేవలం స్పష్టంగా హెచ్చరించే వ్యక్తిని మాత్రమే." 50. కనుక విశ్వసించి మంచి కార్యాలు చేసే వారికి క్షమాభిక్ష మరియు గౌరవప్రదమైన ఉపాధి కూడా లభిస్తుంది. 51. మా వాక్యాలను కించపరచడానికి

مَسٰجِدُ يُذْكَرُ فِيْهَا اسْمُ اللّٰهِ كَثِيْرًا ؕ
وَلَيَنْصُرَنَّ اللّٰهُ مَنْ يَّنْصُرُهٗ ؕ اِنَّ اللّٰهَ لَقَوِىٌّ
عَزِيْزٌ ۝٤٠ اَلَّذِيْنَ اِنْ مَّكَّنّٰهُمْ فِى الْاَرْضِ
اَقَامُوا الصَّلٰوةَ وَاٰتَوُا الزَّكٰوةَ وَ اَمَرُوْا
بِالْمَعْرُوْفِ وَنَهَوْا عَنِ الْمُنْكَرِ ؕ وَلِلّٰهِ عَاقِبَةُ
الْاُمُوْرِ ۝٤١ وَاِنْ يُّكَذِّبُوْكَ فَقَدْ كَذَّبَتْ
قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّعَادٌ وَّثَمُوْدُ ۝٤٢ وَ قَوْمُ
اِبْرٰهِيْمَ وَ قَوْمُ لُوْطٍ ۝٤٣ وَّاَصْحٰبُ مَدْيَنَ ۚ وَكُذِّبَ
مُوْسٰى فَاَمْلَيْتُ لِلْكٰفِرِيْنَ ثُمَّ اَخَذْتُهُمْ ۚ
فَكَيْفَ كَانَ نَكِيْرِ ۝٤٤ فَكَاَيِّنْ مِّنْ قَرْيَةٍ
اَهْلَكْنٰهَا وَهِىَ ظَالِمَةٌ فَهِىَ خَاوِيَةٌ عَلٰى
عُرُوْشِهَا وَبِئْرٍ مُّعَطَّلَةٍ وَّقَصْرٍ مَّشِيْدٍ ۝٤٥
اَفَلَمْ يَسِيْرُوْا فِى الْاَرْضِ فَتَكُوْنَ لَهُمْ قُلُوْبٌ
يَّعْقِلُوْنَ بِهَآ اَوْ اٰذَانٌ يَّسْمَعُوْنَ بِهَا ۚ فَاِنَّهَا لَا
تَعْمَى الْاَبْصَارُ وَلٰكِنْ تَعْمَى الْقُلُوْبُ الَّتِىْ
فِى الصُّدُوْرِ ۝٤٦ وَيَسْتَعْجِلُوْنَكَ بِالْعَذَابِ وَ
لَنْ يُّخْلِفَ اللّٰهُ وَعْدَهٗ ؕ وَاِنَّ يَوْمًا عِنْدَ
رَبِّكَ كَاَلْفِ سَنَةٍ مِّمَّا تَعُدُّوْنَ ۝٤٧ وَكَاَيِّنْ
مِّنْ قَرْيَةٍ اَمْلَيْتُ لَهَا وَهِىَ ظَالِمَةٌ ثُمَّ
اَخَذْتُهَا ۚ وَاِلَىَّ الْمَصِيْرُ ۝٤٨ قُلْ يٰۤاَيُّهَا
النَّاسُ اِنَّمَاۤ اَنَا لَكُمْ نَذِيْرٌ مُّبِيْنٌ ۝٤٩ فَالَّذِيْنَ
اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ لَهُمْ مَّغْفِرَةٌ وَّرِزْقٌ
كَرِيْمٌ ۝٥٠ وَالَّذِيْنَ سَعَوْا فِىْۤ اٰيٰتِنَا مُعٰجِزِيْنَ
اُولٰٓئِكَ اَصْحٰبُ الْجَحِيْمِ ۝٥١ وَمَاۤ اَرْسَلْنَا مِنْ
قَبْلِكَ مِنْ رَّسُوْلٍ وَّلَا نَبِىٍّ اِلَّاۤ اِذَا تَمَنّٰۤى اَلْقَى
الشَّيْطٰنُ فِىْۤ اُمْنِيَّتِهٖ ۚ فَيَنْسَخُ اللّٰهُ مَا يُلْقِى

ప్రయత్నించే వారే నరకవాసులు. 52. ఓ ప్రవక్తా! నీకు పూర్వం, కోరుకున్నప్పుడు అతని కోరికలో షైతాన్ జోక్యం చేసుకోని ఏ ప్రవక్తనూ, ఏ సందేశహరుణ్ణీ మేము పంపలేదు. ఇటువంటి షైతాన్ జోక్యాలను అల్లాహ్ నిర్మూలిస్తాడు. మరియు తన వాక్యాలను పటిష్టపరుస్తాడు. అల్లాహ్ సర్వజ్ఞాని, మహావివేకి. 53. ఎందుకంటే ఎవరి హృదయాలు రోగానికి గురయ్యాయో, మరెవరి హృదయాలు మొద్దుబారిపోయాయో, వారి కొరకై, షైతాన్ కల్పించిన చెడును, ఒక పరీక్షగా చెయ్యటానికి. వాస్తవం ఏమిటంటే ఈ దుర్మార్గులు శతృత్వంలో చాలా దూరం వెళ్ళిపోయారు. 54. జ్ఞానవంతులు ఇది నీ ప్రభువు వద్ద నుండి వచ్చిన సత్యమని తెలుసుకోవటానికి, వారు దాన్ని విశ్వసించటానికి, వారి హృదయాలు ఆయన ముందు వినమ్రులవటానికి, నిశ్చయంగా అల్లాహ్ విశ్వసించేవారికి ఎల్లప్పుడూ సన్మార్గం చూపుతాడు. 55. అవిశ్వాసులు దానిని గురించి అనుమానంలోనే ఉంటారు. చివరికి వారిపైకి ప్రళయ ఘడియ అయినా వచ్చిపడుతుంది లేదా ఒక దౌర్భాగ్య దినపు శిక్ష అయినా అవతరిస్తుంది. 56. ఆనాడు రాజ్యాధికారం అల్లాహ్‌దే అవుతుంది. ఆయన వారి మధ్య తీర్పు ఇస్తాడు. విశ్వసించిన వారు, మంచి పనులు చేసినవారు వరాలతోనిండిన ఉద్యానవనాలలోకి ప్రవేశిస్తారు. 57. అవిశ్వాసానికి పాల్పడిన వారికి, మా వాక్యాలను తిరస్కరించినవారికి అవమానకరమైన శిక్ష పడుతుంది. 58. అల్లాహ్ మార్గంలో వలసపోయిన వారికి, తరువాత చంపబడిన వారికి లేదా మరణించిన వారికి అల్లాహ్ మంచి ఉపాధిని ప్రసాదిస్తాడు. నిస్సందేహంగా అల్లాహ్‌యే ఉత్తమ ప్రదాత. 59. వారు కోరుకునే స్థలానికి ఆయన వారిని చేరుస్తాడు. నిస్సందేహంగా అల్లాహ్ సర్వమూ తెలిసినవాడు. సహనం కలవాడూను. 60. ఇది వారి పరిణామం. ఇక ఎవరయితే తనపై జరిగిన మేరకే ప్రతీకారం తీర్చుకునేవాడు, పైగా అతనిపై అత్యాచారం కూడా జరిగివుంటే అల్లహ్ అతనికి తప్పకుండా సహాయం చేస్తాడు. అల్లాహ్ క్షమించేవాడు, మన్నించేవాడూను. 61. ఇలా ఎందుకు జరుగుతుందంటే, రాత్రి నుండి పగటినీ, పగటి నుండి రాత్రినీ వెలికి తీసేవాడు అల్లాహ్‌యే గనుక. ఆయన అన్నీ

الشَّيْطٰنُ ثُمَّ يُحْكِمُ اللّٰهُ اٰيٰتِهٖ ؕ وَاللّٰهُ عَلِيْمٌ
حَكِيْمٌ ۙ﴿٥٢﴾ لِّيَجْعَلَ مَا يُلْقِى الشَّيْطٰنُ فِتْنَةً
لِّلَّذِيْنَ فِىْ قُلُوْبِهِمْ مَّرَضٌ وَّالْقَاسِيَةِ قُلُوْبُهُمْ ؕ
وَاِنَّ الظّٰلِمِيْنَ لَفِىْ شِقَاقٍۢ بَعِيْدٍ ۙ﴿٥٣﴾ وَّلِيَعْلَمَ
الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ اَنَّهُ الْحَقُّ مِنْ رَّبِّكَ
فَيُؤْمِنُوْا بِهٖ فَتُخْبِتَ لَهٗ قُلُوْبُهُمْ ؕ وَاِنَّ اللّٰهَ
لَهَادِ الَّذِيْنَ اٰمَنُوْۤا اِلٰى صِرَاطٍ مُّسْتَقِيْمٍ ﴿٥٤﴾
وَلَا يَزَالُ الَّذِيْنَ كَفَرُوْا فِىْ مِرْيَةٍ مِّنْهُ
حَتّٰى تَاْتِيَهُمُ السَّاعَةُ بَغْتَةً اَوْ يَاْتِيَهُمْ عَذَابُ
يَوْمٍ عَقِيْمٍ ﴿٥٥﴾ اَلْمُلْكُ يَوْمَئِذٍ لِّلّٰهِ ؕ يَحْكُمُ
بَيْنَهُمْ ؕ فَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فِىْ
جَنّٰتِ النَّعِيْمِ ﴿٥٦﴾ وَالَّذِيْنَ كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَا
فَاُولٰٓئِكَ لَهُمْ عَذَابٌ مُّهِيْنٌ ﴿٥٧﴾ وَالَّذِيْنَ
هَاجَرُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ قُتِلُوْۤا اَوْ مَاتُوْا
لَيَرْزُقَنَّهُمُ اللّٰهُ رِزْقًا حَسَنًا ؕ وَاِنَّ اللّٰهَ لَهُوَ
خَيْرُ الرّٰزِقِيْنَ ﴿٥٨﴾ لَيُدْخِلَنَّهُمْ مُّدْخَلًا يَّرْضَوْنَهٗ ؕ
وَاِنَّ اللّٰهَ لَعَلِيْمٌ حَلِيْمٌ ﴿٥٩﴾ ذٰلِكَ ۚ وَمَنْ
عَاقَبَ بِمِثْلِ مَا عُوْقِبَ بِهٖ ثُمَّ بُغِىَ عَلَيْهِ
لَيَنْصُرَنَّهُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ لَعَفُوٌّ غَفُوْرٌ ﴿٦٠﴾ ذٰلِكَ
بِاَنَّ اللّٰهَ يُوْلِجُ الَّيْلَ فِى النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ
فِى الَّيْلِ وَاَنَّ اللّٰهَ سَمِيْعٌ ۢ بَصِيْرٌ ﴿٦١﴾ ذٰلِكَ بِاَنَّ
اللّٰهَ هُوَ الْحَقُّ وَاَنَّ مَا يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ هُوَ
الْبَاطِلُ وَاَنَّ اللّٰهَ هُوَ الْعَلِىُّ الْكَبِيْرُ ﴿٦٢﴾ اَلَمْ
تَرَ اَنَّ اللّٰهَ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً ؗ فَتُصْبِحُ
الْاَرْضُ مُخْضَرَّةً ؕ اِنَّ اللّٰهَ لَطِيْفٌ خَبِيْرٌ ﴿٦٣﴾

వినేవాడు, అన్నీ చూసేవాడు గనుక. 62. ఇలా ఎందుకు జరుగుతుందంటే, అల్లాహ్‌యే సత్యం గనుక. అల్లాహ్‌ను కాదని వారు వేడుకునేవన్నీ అసత్యం గనుక. అల్లాహ్‌యే ఆధిక్యం గలవాడు మరియు మహోన్నతుడు. 63. ఆకాశం నుండి అల్లాహ్ నీటిని కురిపించటాన్ని, దాని ద్వారా భూమి సస్యశ్యామలం అవటాన్ని నీవు చూడటం లేదా? వాస్తవం ఏమిటంటే అల్లాహ్ అత్యంత సూక్ష్మదృష్టిగలవాడు, సర్వమూ తెలిసిన వాడూను.

***39-63. వాక్యాల వ్యాఖ్యానం***

వెనుకటి వాక్యాల్లో అల్లాహ్ (త) మన కోసం నియమించిన రాత్రిపగలు కూడా అల్లాహ్ అనుగ్రహాలే అని ఆదేశించడం జరిగింది. ఎల్లప్పుడూ చీకటి ఉన్నా, లేదా వెలుతురు ఉన్నా జీవితం దుర్భరమయిపోయేది. ఇప్పుడు ఈ వాక్యాల్లో అల్లాహ్ (త) తన అనుగ్రహాలను, ప్రసాదాలనూ గుర్తుచేస్తూ ప్రళయం తప్పనిసరిగా రానున్నదని, తీర్పుదినం నాడు మానవులందరినీ విచారించడం తప్పదని, చాలా మంది మానవులు దైవానుగ్రహాలను పొందుతూ ఇతరులను ఆరాధిస్తున్నారనీ, అయితే వారు ఏమాత్రం ఆరాధనకు అర్హులుకారని, అల్లాహ్ మాత్రమే ఆరాధనకు అర్హుడనీ, తన ఆరాధన కొరకే అల్లాహ్ (త) మానవులను సృష్టించాడని పేర్కొనబడింది.

39-40. మక్కాలో ముస్లిములు అత్యాచారాలకు గురయ్యారు. తమ ఇళ్ళ నుండి గెంటివేయబడ్డారు. వారు అల్లాహ్ మాత్రమే మా ఆరాధ్యుడని విశ్వసించడం తప్ప మరే అపరాధం చేయలేదు. వాళ్ళపై జరిగిన అన్యాయానికి తగిన ప్రతీకారం వారు తీర్చుకోవడానికి జిహాద్ కొరకు ప్రోత్సహించబడింది. ఎందుకంటే తగిన ప్రతీకారం తీర్చుకోవటంలో ఏమాత్రం తప్పులేదు. ఇలా చేయకపోతే నిరంతరం వారు ముస్లిములను హింసిస్తూ ఉంటారు. ముస్లిముల ప్రార్థనాలయాలను నేలమట్టం చేస్తూ ఉంటారు. అల్లాహ్‌కు సహాయం చేసేవారికి అల్లాహ్ తప్పకుండా సహాయం చేస్తాడనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.

41. అంటే వారు అల్లాహ్‌కు ఎలా సహాయపడతారంటే నమాజ్ స్థాపిస్తారు. జకాత్ చెల్లిస్తారు. మంచిని ఆదేశిస్తారు. చెడును నివారిస్తారు. ఎందుకంటే ప్రతి విషయం అల్లాహ్ వైపుకే వెళుతుంది. అందువల్ల నిత్యం ఆయనకే భయపడుతూ ఉండాలి.

42-43. అవిశ్వాసులు ప్రవక్త (స)ను అనేక బాధలకు గురిచేశారు. ఈ వాక్యంలో ప్రవక్త (స)కు సహన స్థైర్యాలు కలిగి ఉండమని సెలవియ్యబడింది. ప్రతికాలంలో ప్రవక్తల పట్ల అవిశ్వాసులు ఈ విధంగా ప్రవర్తించారని ఓదార్చబడింది. ప్రవక్తలను తిరస్కరించటం, ధిక్కరించటం జరుగుతూ వచ్చింది. వారికి గడువు ఇవ్వటమూ జరిగింది. చివరకు వారిని అకస్మాత్తుగా పట్టుకోవటమూ జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

ప్రవక్త (స) ఇలా హెచ్చరించారు: “అల్లాహ్ (త) అత్యాచారికి గడువు ఇస్తూపోతాడు. చివరికి పట్టుకుంటాడు. అయితే పట్టుకుంటే వదలడు.” (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

44-45. ఈ వాక్యంలో అల్లాహ్ (త) గుణపాఠం నేర్చుకోవాలని బోధిస్తున్నాడు. మేము అనేక అవిశ్వాస జాతులను సర్వనాశనం చేసివేశాము. వారు ప్రవక్తలను తిరస్కరించేవారు. ఇప్పుడు వారి గృహాలు శిథిలావస్థలో పడి ఉన్నాయి. వారి బావులు వ్యర్థంగా పడివున్నాయి.

సూరె నిసాలోని 78వ వాక్యంలో ఇలా ఉంది: “మీరు ఎక్కడ ఉన్నా మరణం సమీపిస్తుంది. కోటల్లో ఉన్నా, భవనాల్లో ఉన్నా మరణం తప్పకుండా వస్తుంది.” (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

46. మక్కా అవిశ్వాసులను, ఇతర అవిశ్వాసులను భూమిపై సంచరించి ప్రాచీన జాతుల అంతం ఎలా జరిగింది, ఎందుకు జరిగింది మొదలైన వాటిని ఆలోచించమని హితోపదేశం చేయబడింది. మీరు వీటి ద్వారా గుణపాఠం ఎందుకు నేర్చుకోరు. అవిశ్వాసానికి గురైన వారి మనసులు కళ్ళు, అంధత్వానికి గురవుతాయి. (తైసీరుర్రహ్మాన్)

అంధత్వానికి గురైతే వాటిల్లే నష్టం తాత్కాలికమైనదే. కాని హృదయాలే అంధత్వానికి గురైతే ఉభయలోకాలనూ కోల్పోవడం జరుగుతుంది. గుణపాఠం నేర్చుకోలేరు, సన్మార్గం అనుసరించనూలేరు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

47. ఈ వాక్యం నజ్‌ర్‌బిన్ హారిస్ మరియు అతని సహచరుల గురించి అవతరించబడింది. వీరు అల్లాహ్ శిక్ష ఎప్పుడు వస్తుంది అని ఎగతాళి చేసేవారు. ధిక్కరిస్తూ ప్రవక్త (స)ను హేళన చేసేవారు.

కొందరు అవిశ్వాసులు ఓ అల్లాహ్! ఈ ఖుర్‌ఆన్ నీ గ్రంథమే అయితే ఆకాశం నుండి మాపై రాళ్ళ వర్షం కురిపించు లేదా మరేదైనా భయంకరమైన శిక్ష అవతరింపజేయి. (అల్‌అన్‌ఫాల్-32) అని ప్రార్థించేవారు.

50. అయితే విశ్వసించి సత్కార్యాలు చేసిన వారిని స్వర్గంలో ప్రవేశింపజేయడం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)

51. అల్లాహ్ దాసులను సన్మార్గం నుండి దూరం చేయడంలో శ్రమించే వారు అల్లాహ్‌ను అధిగమించగలరని భావిస్తున్నారు. అల్లాహ్‌ను ఎవరూ అధిగమించలేరని వారు తెలుసుకోవాలి. ఇటువంటి వారి నివాసం నరకం అవుతుంది.

52. నీకంటే ముందు మేము పంపిన ప్రవక్తల పట్ల కూడా షైతాన్ ఈ విధంగానే ప్రవర్తించాడు. షైతాన్ అల్లాహ్ వాక్యాల్లో కల్పించి వాటిని అవిశ్వాసుల వరకు చేరవేస్తాడు. కాని అల్లాహ్ (త) వీటిని తొలగించి తన ఆదేశాలను పటిష్టపరిచాడు.

53. అవిశ్వాసం, కాపట్యం తమ మనసులలో ఉన్నవారూ, పాపకార్యాల్లో చాలా దూరం పోయినవారు షైతాన్ వలకు గురవుతారు.

54. అల్లాహ్ భీతి కలిగి ఉన్నవారి విశ్వాసం అధికమవుతుంది. వారు అల్లాహ్ గ్రంథాన్ని సత్యమైనదిగా భావిస్తారు. సన్మార్గాన్నే అనుసరిస్తారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

55. అవిశ్వాసులు ఖుర్‌ఆన్ పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ ఉంటారు. చివరికి ప్రళయం సంభవిస్తుంది. లేదా వారిపై ఆకస్మాత్తుగా దైవశిక్ష వారిని చుట్టుముట్టుతుంది. ఏం జరిగినా వారికి ఎటువంటి లాభము చేకూరదు. వ్యాఖ్యాన కర్తలు దీన్ని బద్ర్ యుద్ధంగా పేర్కొన్నారు. ఇందులో చాలా మంది ఎంతో అవమానకరంగా, అసహ్యకరంగా చంపబడ్డారు. చాలామంది బందీలయ్యారు. అప్పుడు వారికి ఇస్లాం, ఖుర్‌ఆన్ సత్యం అని తెలిసిపోయింది. (తైసీరుర్రహ్మాన్)

56. తీర్పుదినం నాడు అధికారం కేవలం అల్లాహ్‌కే చెందుతుంది. దైవప్రీతి కొరకు తమ ఇళ్ళనూ, బంధుమిత్రులను దూరం చేసుకున్నవారు, అల్లాహ్ మార్గంలో పోరాడినవారు, పోరాడుతూ చంపబడినవారూ సహజంగా మరణించిన వారు స్వర్గంలో అల్లాహ్ ఆతిథ్యం పొందుతారు. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

60. అంటే ఎవరిపట్ల అయినా అన్యాయం జరిగితే దానికి సమానంగా ప్రతీకారం తీర్చుకోవచ్చు. సామాజిక జీవితంలో దీని ద్వారా ప్రశాంతత నెలకొంటుంది. (అహ్‌సనుల్ బయాన్) ఆలి ఇమ్రాన్ 26,27ని చూడండి.

63. అల్లాహ్ మాత్రమే ఆకాశం నుండి వర్షం కురిపిస్తాడు. గాలులను పంపిస్తాడు. మబ్బులను ప్రయాణింపజేస్తాడు. ఆ తరువాత వాటిని కరిగించి వర్షం కురిపిస్తాడు. చనిపోయిన భూమిని సజీవపరుస్తాడు. అది పచ్చని పైర్లతో, మొక్కలతో, వృక్షాలతో కళకళలాడుతూ ఉంటుంది. ఈ విశ్వం అంతా కేవలం అల్లాహ్ అధీనంలోనే ఉన్నది. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

**అనువాదం: 64 - 78**

64. ఆకాశాలలో ఉన్నదీ, భూమిలో ఉన్నదీ అంతా ఆయనదే. నిస్సందేహంగా ఆయనే నిరపేక్షాపరుడు, స్తుతింపబడేవాడు. 65. భూమిపై ఉన్న సమస్తాన్నీ ఆయన మీకు వశపరచటం, ఆయనే పడవను నియమ బద్ధం చేయటం, అది ఆయన అజ్ఞానుసారం సముద్రంలో నడవటం, ఆయనే ఆకాశాన్ని నిలిపి

لَهٗ مَا
فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَاِنَّ اللّٰهَ لَهُوَ
الْغَنِيُّ الْحَمِيْدُ ﴿۶۴﴾ اَلَمْ تَرَ اَنَّ اللّٰهَ سَخَّرَ لَكُمْ مَّا
فِي الْاَرْضِ وَالْفُلْكَ تَجْرِيْ فِي الْبَحْرِ بِاَمْرِهٖ ؕ
وَيُمْسِكُ السَّمَآءَ اَنْ تَقَعَ عَلَى الْاَرْضِ اِلَّا

ఉంచటం, అది ఆయన అనుమతి లేకుండా నేలపై పడకపోవటం మీరు చూడటం లేదా? వాస్తవం ఏమిటంటే, మానవుల పట్ల అల్లాహ్ ఎంతో వాత్సల్యం కలవాడు. ఎంతో కరుణగలవాడు. 66. ఆయనే మీకు జీవితాన్ని ప్రసాదించాడు, ఆయనే మీకు మృత్యువును కలుగజేస్తాడు. ఆయనే మిమ్మల్ని మళ్ళీ బ్రతికిస్తాడు. నిజంగానే మానవుడు పరమ సత్యతిరస్కారి. 67. ప్రతి అనుచర సంఘానికి మేము ఒక ఆరాధనా పద్ధతిని నిర్ణయించాము. అది దానిని అనుసరిస్తోంది. కనుక ఓ ప్రవక్తా! వారు ఈ విషయంలో నీతో తగాదా పడకూడదు. నీవు నీ ప్రభువు వైపునకు ఆహ్వానించు. నిస్సందేహంగా నీవు సన్మార్గంపై ఉన్నావు. 68. ఒకవేళవారు నీతో వివాదానికి తలపడితే, ఇలా అను; "మీరు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు. 69. ప్రళయం నాడు అల్లాహ్ మీ మధ్య మీరు విభేదించుకుంటూ ఉన్న విషయాలన్నిటి గురించి తీర్పు చెబుతాడు. 70. ఆకాశంలోనూ, భూమిపైనా ఉన్న ప్రతి వస్తువును గురించి అల్లాహ్‌కు తెలుసని నీవు ఎరుగవా? అంతా ఒక గ్రంథంలో వ్రాయబడి ఉంది. అల్లాహ్‌కు ఇదేమంత కష్టం కానేకాదు. 71. ఈ ప్రజలు అల్లాహ్‌ను కాదని ఎవరినైతే ఆరాధిస్తున్నారో, వారి కొరకు అల్లాహ్ ఏ ప్రమాణాన్నీ అవతరింపజేయలేదు. వీరికి కూడా దాని గురించి ఏమీ తెలియదు. ఇటువంటి దుర్మార్గులకు సహాయపడే వాడెవ్వడూ లేడు. 72. వారికి స్పష్టమైన మా వాక్యాలను వినిపించినప్పుడు, సత్యతిరస్కారుల ముఖాలు మాడిపోవటాన్ని నీవు చూస్తావు. ఇంకా వారు మా వాక్యాలను వినిపించే వారిపై వెంటనే విరుచుకుపడతారేమో అనిపిస్తుంది. వారికి ఇలా చెప్పు; "దీనికంటే కూడా ఘోరమైన విషయం నేను మీకు తెలుపనా? అది అగ్ని. సత్యాన్ని స్వీకరించక నిరాకరించే వారి విషయంలో అల్లాహ్ దానిని గురించి వాగ్దానం చేశాడు. అది అతి చెడ్డ నివాస స్థలం." 73. మానవులారా! ఒక ఉదాహరణ ఇవ్వబడుతోంది; దానిని శ్రద్ధగా వినండి. అల్లాహ్‌ని వదలి మీరు ఏ దేవుళ్ళను వేడుకుంటున్నారో, వారందరూ కలసి కూడా ఒక్క ఈగను సృష్టించదలిచినా, అలా చేయలేరు. అంతేకాదు, ఒకవేళ ఈగ వారి నుండి ఏదైనా వస్తువును లాక్కుపోయినా, వారు దానిని

بِاِذْنِهٖ ۭ اِنَّ اللّٰهَ بِالنَّاسِ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿٦٥﴾ وَ
هُوَ الَّذِيْٓ اَحْيَاكُمْ ۡ ثُمَّ يُمِيْتُكُمْ ثُمَّ يُحْيِيْكُمْ ۭ
اِنَّ الْاِنْسَانَ لَكَفُوْرٌ ﴿٦٦﴾ لِكُلِّ اُمَّةٍ جَعَلْنَا
مَنْسَكًا هُمْ نَاسِكُوْهُ فَلَا يُنَازِعُنَّكَ فِي الْاَمْرِ
وَادْعُ اِلٰى رَبِّكَ ۭ اِنَّكَ لَعَلٰى هُدًى مُّسْتَقِيْمٍ ﴿٦٧﴾
وَاِنْ جٰدَلُوْكَ فَقُلِ اللّٰهُ اَعْلَمُ بِمَا تَعْمَلُوْنَ ﴿٦٨﴾
اَللّٰهُ يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كُنْتُمْ فِيْهِ
تَخْتَلِفُوْنَ ﴿٦٩﴾ اَلَمْ تَعْلَمْ اَنَّ اللّٰهَ يَعْلَمُ مَا فِي
السَّمَاۗءِ وَالْاَرْضِ ۭ اِنَّ ذٰلِكَ فِيْ كِتٰبٍ ۭ اِنَّ
ذٰلِكَ عَلَي اللّٰهِ يَسِيْرٌ ﴿٧٠﴾ وَيَعْبُدُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ مَا لَمْ يُنَزِّلْ بِهٖ سُلْطٰنًا وَّمَا لَيْسَ لَهُمْ
بِهٖ عِلْمٌ ۭ وَمَا لِلظّٰلِمِيْنَ مِنْ نَّصِيْرٍ ﴿٧١﴾ وَاِذَا تُتْلٰى
عَلَيْهِمْ اٰيٰتُنَا بَيِّنٰتٍ تَعْرِفُ فِيْ وُجُوْهِ الَّذِيْنَ
كَفَرُوا الْمُنْكَرَ ۭ يَكَادُوْنَ يَسْطُوْنَ بِالَّذِيْنَ
يَتْلُوْنَ عَلَيْهِمْ اٰيٰتِنَا ۭ قُلْ اَفَاُنَبِّئُكُمْ بِشَرٍّ
مِّنْ ذٰلِكُمْ ۭ اَلنَّارُ ۭ وَعَدَهَا اللّٰهُ الَّذِيْنَ كَفَرُوْا ۭ
وَبِئْسَ الْمَصِيْرُ ﴿٧٢﴾ يٰٓاَيُّهَا النَّاسُ ضُرِبَ مَثَلٌ
فَاسْتَمِعُوْا لَهٗ ۭ اِنَّ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ
اللّٰهِ لَنْ يَّخْلُقُوْا ذُبَابًا وَّلَوِ اجْتَمَعُوْا لَهٗ ۭ وَ
اِنْ يَّسْلُبْهُمُ الذُّبَابُ شَيْـــًٔـا لَّا يَسْتَنْقِذُوْهُ
مِنْهُ ۭ ضَعُفَ الطَّالِبُ وَالْمَطْلُوْبُ ﴿٧٣﴾ مَا قَدَرُوا
اللّٰهَ حَقَّ قَدْرِهٖ ۭ اِنَّ اللّٰهَ لَقَوِيٌّ عَزِيْزٌ ﴿٧٤﴾ اَللّٰهُ
يَصْطَفِيْ مِنَ الْمَلٰۗىِٕكَةِ رُسُلًا وَّمِنَ النَّاسِ ۭ
اِنَّ اللّٰهَ سَمِيْعٌۢ بَصِيْرٌ ﴿٧٥﴾ يَعْلَمُ مَا بَيْنَ اَيْدِيْهِمْ
وَمَا خَلْفَهُمْ ۭ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ﴿٧٦﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا ارْكَعُوْا وَاسْجُدُوْا وَاعْبُدُوْا
رَبَّكُمْ وَافْعَلُوا الْخَيْرَ لَعَلَّكُمْ تُفْلِحُوْنَ ﴿٧٧﴾ وَجَاهِدُوْا

فِي اللَّهِ حَقَّ جِهَادِهِ ۚ هُوَ اجْتَبَاكُمْ وَمَا جَعَلَ
عَلَيْكُمْ فِي الدِّينِ مِنْ حَرَجٍ ۚ مِلَّةَ أَبِيكُمْ
إِبْرَاهِيمَ ۚ هُوَ سَمَّاكُمُ الْمُسْلِمِينَ مِنْ قَبْلُ
وَفِي هَٰذَا لِيَكُونَ الرَّسُولُ شَهِيدًا عَلَيْكُمْ
وَتَكُونُوا شُهَدَاءَ عَلَى النَّاسِ ۚ فَأَقِيمُوا
الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَاعْتَصِمُوا بِاللَّهِ هُوَ
مَوْلَاكُمْ ۖ فَنِعْمَ الْمَوْلَىٰ وَنِعْمَ النَّصِيرُ

విడిపించుకురానూ లేరు. సహాయాన్ని అర్థించేవారూ, అర్థింపబడేవారూ ఇద్దరూ బలహీనులే. 74. అల్లాహ్ గొప్పతనాన్నే వారు గుర్తించవలసిన విధంగా గుర్తించ లేదు. నిజానికి అల్లాహ్ మాత్రమే శక్తిమంతుడు, గౌరవనీయుడూను. 75. యదార్థం ఏమిటంటే, అల్లాహ్ సందేశహరులను దైవదూతల నుండి, మానవుల నుండి ఎన్నుకుంటాడు. ఆయన అన్నీ వింటాడు. అన్నీ చూస్తాడు. 76. ప్రజల ముందు ఉన్న దానిని ఆయన ఎరుగును. వారికి గోప్యంగా ఉన్నదాన్ని ఆయన ఎరు గును. వ్యవహారాలన్నీ ఆయన వైపునకే మరలుతాయి. 77. విశ్వాసులారా! రుకూ చేయండి. సజ్దా చేయండి, మీ ప్రభువునే ఆరాధించండి, సత్కార్యాలు చేయండి. తద్వారా మీకు సాఫల్యం లభిస్తుంది. 78. అల్లాహ్ మార్గంలో జిహాద్ చేయండి. జిహాద్ చేయవలసిన విధంగా. ఆయన మిమ్మల్ని తన సేవకై ఎన్నుకున్నాడు. ధర్మంలో మీకు ఏ ఇబ్బందినీ ఉంచలేదు. మీ తండ్రి ఇబ్రాహీమ్ ధర్మంపై స్థిరంగా ఉండండి. పూర్వం కూడా అల్లాహ్ మీకు 'ముస్లిమ్' అనే పేరునే పెట్టాడు. ఇందులో కూడా; దైవప్రవక్త మీ విషయంలో సాక్షిగా ఉండటానికి మరియు మీరు ప్రజల విషయంలో సాక్షులుగా ఉండటానికి. కనుక నమాజును స్థాపించండి, జకాత్ ఇవ్వండి. అల్లాహ్‌తో గట్టి సంబంధం కలిగి ఉండండి. ఆయన మీకు సంరక్షకుడు, ఎంతో మంచి సంరక్షకుడు, ఎంతో మంచి సహాయకుడూను.

**64-78. వాక్యాల వ్యాఖ్యానం :**

*65.* జీవ పదార్థాలనూ, నిర్జీవపదార్థాలనూ, జంతువులనూ, వృక్షాలనూ, కొండలనూ, పర్వతాలనూ, నదులనూ, సముద్రాలనూ మీ ప్రయోజనాల కొరకు సృష్టించాడు. ఓడలు ఆయన అనుమతితోనే పయనిస్తాయి. ఆకాశాన్ని ఏ ఆధారం లేకుండా సృష్టించాడు. నిస్సందేహంగా అల్లాహ్ ప్రజల పట్ల దయ, కరుణగలవాడు. (తైసీరుర్రహ్మాన్)

*66.* ఉనికి కూడా లేని మిమ్మల్ని సృష్టించింది ఆయనే. ఆయనే మీకు మరణాన్ని ప్రసాదిస్తాడు. మరల ఆయనే మీకు సజీవంగా లేపుతాడు, ఆయన వద్దకే మీరు వెళ్ళవలసి ఉంది. అలాంటప్పుడు ఆయన్ను వదలి ఇతరుల్ని ఆరాధించటానికి మీకు సిగ్గుగా లేదా? ఏది ఏమైనా మానవుడు చాలా కృతఘ్నుతగల ప్రాణి. (తైసీరుర్రహ్మాన్)

*67.* ప్రతి ప్రవక్తకూ ఒక జీవిత విధానం ఇవ్వబడింది. మన్‌సక్ అంటే మానవులు తరచూ వచ్చిపోయే స్థలం. మంచికైనా, చెడుకైనా. అందువల్లే హజ్ ఆచరణలను 'మనాసిక్' అంటారు. ఎందుకంటే ప్రజలు ఇక్కడికి వస్తూ, పోతూ విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. ఇస్లామ్ ధర్మంలో నిర్ణయించిన ఆరాధనా పద్ధతులను తెలియజేయటం జరిగింది. వెనుకటి పద్ధతులన్నిటినీ రద్దు చేయటం జరిగింది. ఇప్పుడు సర్వమానవాళికి ఈ మార్గమే, ఈ విధానమే శరణ్యం. ప్రజలు దాన్ని స్వీకరించేబదులు, దాని గురించి కలహించుకుంటు న్నారు. నాతో వాదోపవాదాలకు దిగుతున్నారు. ఇదంతా అల్లాహ్‌కు తెలుస్తూనే ఉంది. వివరాలకు సూరె అహ్‌ఖాఫ్-48ని చూడండి. (తఫ్‌సీర్ ఇబ్నెకసీర్)

*70.* భూమ్యాకాశాల్లో ఉన్నదీ, జరిగిందీ, జరుగుతున్నదీ, జరిగేదీ అంతా అల్లాహ్‌కు తెలుసు. విశ్వావార్తలన్నీ ఆయనకు తెలుస్తూనే ఉన్నాయి. అవన్నీ దివ్యగ్రంథంలో ఉన్నాయి.

ప్రవక్త (స) ఇలా ప్రవచించారు: "భూమ్యాకాశాలను సృష్టించటానికి 50 వేల సంవత్సరాలకు ముందే విశ్వజాతకాన్ని వ్రాయడం జరిగింది. అన్నిటికంటే ముందు అల్లాహ్ (త) కలాన్ని సృష్టించాడు, దాన్ని వ్రాయమని ఆదేశించాడు. అప్పుడు కలము "ఏమి వ్రాయలి" అని అడిగింది. దానికి అల్లాహ్ తీర్పుదినం వరకు జరిగే సంఘటనలను తెలిపాడు. కలము వ్రాసింది.

71. ఈ వాక్యంలో విగ్రహారాధకుల అజ్ఞానాన్ని, అమాయకత్వాన్ని పేర్కొనడం జరిగింది. ఎటువంటి సాక్షాధారాలు లేకుండా అల్లాహ్‌ను వదలి ఇతరుల ఆరాధనలో నిమగ్నమై ఉన్నారు. వీరిని అల్లాహ్ విచారించడం జరుగుతుంది. నిస్సందేహంగా అవిశ్వాసులు సాఫల్యం పొందలేరు. బహుదైవారాధన వారు కల్పించుకున్నదే. అంతేకాని వీరు తమ తాతముత్తాతల పట్ల అంధానుసరణకు గురయ్యారు. షైతాన్ వారి చేష్టలను వారి కొరకు ఆకర్షణీయంగా చేశాడు. మరియు బహుదైవారాధన పర్యవసానం చాలా చెడ్డది. విగ్రహారాధకులు దుర్మార్గులు. దుర్మార్గులకు అల్లాహ్‌కు వ్యతిరేకంగా సహాయం చేసేవారెవరూ ఉండరు.

72. అల్లాహ్ ఆదేశాలనూ, సాక్షాధారాలనూ వారికి తెలియజేసే ప్రయత్నం చేస్తే, వారిపై దాడి చేసేవారు, వారిని ఆపదలకు, కృష్టాలకు గురిచేసేవారు. అనేక విధాలుగా హింసించేవారు. చేయిచేసుకునేవారు. ఈ నీచులు ఎప్పుడూ దుర్భాషలాడేవారు.

వారి శిక్ష నరకాగ్ని అని, వారిని హెచ్చరించమని ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. అందులో వీరు కాల్చబడతారు. బుద్ధిజ్ఞానాలను ఉపయోగించండి. అసభ్యకరమైన చేష్టలకు దూరంగా ఉండండి అని హితబోధ చేయబడింది. అవిశ్వాసులు ప్రవేశించే ఆ నరకం అత్యంత ప్రమాదకరమైనది, నీచమయినది.

73. ఇందులో విగ్రహాల విహీనతను, ఆరాధకుల బుద్ధిహీనతను గురించి ప్రస్తావించబడింది. మీరు పూజిస్తున్న ఈ విగ్రహాలు ఒక్క ఈగను కూడా సృష్టించలేవు. విగ్రహాలన్నీ కలిసినా ఇది సాధ్యం కాని పని. ఈగను అలా ఉంచి దాని ఒక్క రెక్కను కూడా సృష్టించలేరు. ఆరాధించేవారూ, ఆరాధింపబడేవారూ ఇద్దరూ బలహీనులే. విగ్రహాలు మరియు ఈగ అల్లాహ్ వద్ద చాలా మామూలు సృష్టితాలు, అదే విధంగా ఆరాధించేవారు, ఆరాధింపబడేవారు అల్లాహ్ వద్ద నీచమైన సృష్టితాలు.

74. అంటే వీరు అల్లాహ్ స్థానాన్ని గొప్పతనాన్ని గుర్తించలేదు. ఆయన ఈ సృష్టికే పాలకుడు. ఔన్నత్యం గలవాడు.

75. ఆ అల్లాహ్ తన సందేశహరులుగా దైవదూతలను, పురుషులను ఎన్నుకున్నాడు, అయితే ఆయన అన్నీ వినేవాడూ, చూసేవాడూ. (తైసీరుర్రహ్మాన్)

76. అంటే, అల్లాహ్ (త) ఆరాధనలో నిమగ్నమయి ఉండటం, సత్కార్యాలు చేయటంలోనే సాఫల్య రహస్యం దాగి ఉంది. ముస్లిములు ఈ విషయాన్ని గ్రహిస్తే ఎంతో బాగుండేది?

78. ఈ వాక్యం ద్వారా ముస్లిములకు దైవమార్గంలో కృషి చేయమని ప్రోత్సహించబడింది. అంటే నోటిద్వారా, చేతి ద్వారా, ధనం ద్వారా మానవ కళ్యాణానికి కృషి చేయాలి. ఎందుకంటే దీనికి చాలా గొప్ప ప్రతిఫలం ఉంది.

ఆ తరువాత మీవద్దకు గొప్పప్రవక్తను పంపడం జరిగింది, పరిపూర్ణ జీవన విధానాన్ని ఇవ్వటం జరిగింది. ధర్మంలో మీకు ఎలాంటి లోటుపాట్లనూ ఉంచలేదు. శక్తికి మించినటువంటి బాధ్యతనూ ఇవ్వలేదు.